## చెట్టుకు ఉరివేసుకొని ప్రేమజంట ఆత్మహత్య

బొంరాస్‌పేట్, డిసెంబర్ 4,ప్రభాతవార్త దుద్యాల్ మండల పరిధిలోని లగచర్ల గ్రామంలో ప్రేమజంట ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. లగచర్ల గ్రామానికి చెందిన ఎండి మస్కాన్(21)దినసరి కూలీ,అదే గ్రామానికి చెందిన మైనర్ బాలిక మీనాక్షి(13) హకీంపేట్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతుంది. వీరు ఇద్దరు కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారనే విషయం కుటుంబ సభ్యులకు తెలియడంతో వారి ఇండ్లలో ఇద్దరిని మందలించడం జరిగిందన్నారు.ఇంట్లో వారు మందలించడంతో మనస్థాపానికి గురైన ప్రేమికులు సోమవారం తెల్లవారుజామున 3గంటలకు గ్రామశివారు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు.ఆత్మహత్య చేసుకున్న విషయంను గ్రామస్తులు పోలీస్‌లకు తెలియజేయడంతో ఎస్ఐ శంకర్ తన సిబ్బందితో సంఘటన స్థలంకు చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం కోసం కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

# హైదరాబాద్ వార్త

## పేరొకరిది.. నిర్వహణ మరొకరిది

* మద్యం దుకాణాలు ఇతరులకు ఇచ్చేస్తున్న లైసెన్స్‌దారులు
* అందుకు 20నుంచి 40 లక్షలవరకు గుడ్‌విల్ వసూలు
* పలు ప్రాంతాల్లో వైన్‌షాపుల్లోనూ వాటా
* లైసెన్స్‌దారులదే బాధ్యత అంటున్న ఎక్సైజ్ అధికారులు

హైదరాబాద్, డిసెంబర్ 4,ప్రభాతవార్త: నూతన మద్యంపాలసీలో అధికారులు ఎన్ని మార్పులు చేర్పులు చేసినా..ఎన్ని నిబంధనలు పెట్టిన మద్యం దుకాణాలు మాత్రం ఎవరికి దక్కాలో వారికే దక్కుతున్నాయి. ఇటీవల గ్రేటర్‌లో మద్యం దుకాణాలకు డ్రా నిర్వహించి విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో దుకాణాల్లో దక్కిన వారిలో 70శాతానికి పైగా పాతవారేఉన్నారు. అయితే మిగతా 30శాతం వారు కూడా కొత్తవాళ్లు దక్కించుకొని దుకాణాలు కూడా ఓపెన్ చేశారు. ...అయితే పలు ప్రాంతాల్లో దుకాణాలు దక్కించుకున్న లైసెన్స్‌దారులపై తమకు పలుకుబడి ఉన్నఅధికారుల ద్వారా ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తుంది. ఇటీవల కాచిగూడ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఓమద్యం దుకాణం కొత్తవారికి దక్కింది. ఈనేపథ్యంలో ఆప్రాంతంలో గతకొనే ్నళ్లుగా మద్యం వ్యాపారం నిర్వహిస్తున్నవారు కొత్తగా దక్కించుకున్నవారిపై ఒత్తిడి తీసుకొచ్చారు. గుడ్‌విల్ కింద ఎంతోకొంత ఇస్తామని, దుకాణాన్ని తమకు అప్పజెప్పాలన్నారు. దీంతో మొదట్లో ఒప్పుకోని ఆలైసెన్స్‌దారుడు చివరికి తాను కోరినంతా ఇస్తామనడంతో ఒప్పుదుకున్నాడు. ఇలా గ్రేటర్ వ్యాప్తంగా మద్యం దుకాణాలు దకి ్గంచుకున్న కొత్త వారికి పలువురు పాత వ్యాపారులను నుంచి వేదింపులు తప్పట్లేదు. కొందరు రాజకీయ నేతల ద్వారా వేధిస్తుంటే మరికొందరు ఎక్సైజ్‌శాఖ అధికారుల ద్వారా మధ్యవర్తిత్వం నడుపుతున్నారు. అయితే డిమాండ్ ఎక్కువగా ఉన్నప్రాంతాల్లోనే కొత్తవారికి షాపులు దక్కడంతో వారిపై ఒత్తిడి మరింత పెరుగుతుంది. ముఖ్యంగా కొత్తగా దుకాణాలు దకి ్గంచుకున్నవారికి ఈవ్యాపారంలో అనుభవం పెద్దగా లేకపోవడం, అద్దె అధికంగా చెల్లించాల్సి వస్తుండటంతో నష్టాలు మూటగట్టుకోవాల్సి వస్తుందేమోనన్న భయం నెలకొంది. ఈనేపథ ్యంలో ఇదే అదునుగా భావిస్తున్న పలువురు బడావ్యాపారులు లైసెన్స్‌ఫీజు, దరఖాస్తు ఫీజును చెల్లించడంతో పాటుగా గుడ్‌విల్ కింద 20 నుంచి 40లక్షల వరకు చెల్లిస్తామని ఒప్పందం కుదుర్చుకుంటున్నారు. అంతేకా కుండా పలు ప్రాంతాల్లో దుకాణాల్లో వాటాదారులగా కూడా చేర్చుకుంటున్నారు. ముఖ్యంగా ఏపీలో ఎక్సైజ్‌పాలసీని పూర్తిగా మార్చి ప్రభుత్వమే మద్య దుకాణాలు నిర్వహిస్తుండటంతో అక్కడి వ్యాపారులు కూడా ఇక్కడి దుకాణాలపై దృష్టి సారించారు. తెలంగాణలో ముఖ్యంగా గ్రేటర్‌లో కొత్తగా దుకాణాలు దక్కించుకున్నవారి వివరాలు సేకరించి వారితో మాట్లాడుతున్నారు. ఏఇబ్బంది కాకుండా తాము చూసుకుంటామని అవసరమైతే మీకువాటా ఇస్తామని హామీలు ఇస్తున్నారు. అయితే ఈవ్యవహారంపై ఎక్సైజ్‌శాఖ ఉన్నతాధికారులను ప్రశ్నించగా లైసెన్ ్సదారులు గుడ్‌విల్ కింద దుకాణాన్ని ఇతరులకు అప్పజెప్పినప్పటికీ అబ్కారీశాఖ రికార్డుల్లో పేరు మాత్రం మారదన్నారు. గుడ్‌విల్‌కింద తీసుకున్నవారు ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా అక్రమాలకు పాల్పడితే దానికి పూర్తి బాధ్యత లైసెన్స్‌దారుడిదేనని పేర్కొంటున్నారు.

## ముస్లింలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**ఆలిండియా ముస్లిం రిజర్వేషన్ పోరాట సమితి**

సమావేశంలో మాట్లాడుతున్న షేక్ ఇస్లాముద్దీన్, షేక్‌సత్తార్ సాహేబ్ తదితరులు

హైదరాబాద్, డిసెంబరు 4,ప్రభాతవార్త: ముస్లింలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే అమలు చేయాలని ఆల్‌ఇండియా దళిత ముస్లిం ఎస్సీ రిజర్వేషన్ ఫోరం జాతీయ అధ్యక్షులు షేక్‌సత్తార్ సాహెబ్, ఏఐఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షులు షేక్ ఇస్లాముద్దీన్ అన్నారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈపదేండ్లలో ముస్లింల హక్కులు, రిజర్వేషన్లపై ఎంతో పోరాటం చేశామన్నారు. ముఖ్యంగా వక్ఫ్‌భోర్డు భూములు అన్యాక్రాంతం ,సచార్ కమిటీ సూచనలు అమలు చేయకపోవడం తదితర అంశాలను ముస్లిం సమాజంలోకి తీసుకెళ్లామన్నారు. దీనికి స్పందించిన కాంగ్రెస్ నేతలు తాము అధికారంలోకి రాగానే సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారన్నారు. కనుక ముస్లింలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతోపాటు డిప్యూటీ సిఎం, నామినెటెడ్ పోస్టుల్లో ముస్లింలకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు.

## ఘంటసాల అపర వాగ్గేయకారుడు త్యాగరాజస్వామి అంశ

**ప్రముఖ సినీ సంగీత దర్శకుడు మాధవపెద్ది సురేశ్**

ప్రముఖ రంగస్థల నటుడు, గాయకుడు కొమరవోలు శ్రీనివాసరావుకు 'ఘంటసాల స్మారక జీవిత సాఫల్య పురస్కారం'ను అందించిన దృశ్యం

చిక్కడపల్లి, డిసెంబరు 4 ప్రభాతవార్త: విఖ్యాత గాయకుడు ఘంటసా వేంకటేశ్వరరావు అపర వాగ్గేయకారుడు త్యాగరాజస్వామి అంశం అని ప్రముఖ సినీ సంగీత దర్శకుడు మాధవపెద్ది సురేశ్ అన్నారు. ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతిని ఒక వేడుకగా ఎన్నో సాంస్కృతిక సంస్థలను ఆయన మరణించి 40 సంవత్సరాలు గడచినా జరుపుకోవడం విశేషమన్నారు. ప్రముఖ సినీసంగీత సంస్థ సుబ్బు మ్యూజిక్ అకాడమి అధినేత శ్రీధరం రామసుబ్రహ్మణ్యం, మధుర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు శతాబ్దిక జయంతి వేడుకలు 4న చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో 'భలే మంచి రోజు' పేరిట ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు 12 గంటల పాటు నిరాటంకంగా శ్రీధరం రామసుబ్రహ్మణ్యం సారధ్యంలో ప్రముఖ గాయనీ గాయకులు సుమారు 100 పాటలు ఆలపించి ఘంటసాలకు 'స్వరనీరాజనం' అర్పించే కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ప్రముఖ రంగస్థల నటుడు, గాయకుడు కొమరవోలు శ్రీనివాసరావుకు 'ఘంటసాల స్మారక జీవిత సాఫల్య పురస్కారం'ను మాధవపెద్దిసురేశ్ అందించారు.సంగీతపరంగా ఘంటసాలను మించిన గాయకులు లేరని, ఆయన గళం అక్కినేని నాగేశ్వరరావు, నందమూరి తారకరామారావుల సినీజీవితం విజయంకు కారణమైందన్నారు. ఘంటపాల కుటుంబంతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. సంస్థ స్థాపకుడు శ్రీధరం రామసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఘంటసాల ఎందరికో ఆరాధ్యదైవం అని అన్నారు.

# మంత్రివర్గంలో చోటెలా..?

> ఓటమికి కారణాలు లేకపోలేదు.. నగరంలో కాంగ్రెస్ ఓటమికి కొన్ని కారణాలు లేకపోలేదు. అభ్యర్థుల ఎంపికలో అధిష్టానం తీసుకున్న నిర్ణయాలు కలిసి రాలేదని వాదన వినిపిస్తుంది. కొన్ని నియోజకవర్గాల్లో కొత్త వారికి టికెట్లు ఇచ్చారు. వారు స్థానిక పరిస్థితులను కనీసం అవగాహన చేసుకోలేకపోయారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇక బిఆర్ఎస్ అభ్యర్థులలో చాలా మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఉండడం.. ముందుగానే అభ్యర్థులను ప్రకటించడంతో ప్రచారం చేసుకునేందుకు వారికి వీలైనంత సమయం దొరికింది. కాంగ్రెస్ అభ్యర్థులలిస్టు ఆలస్యం కావడం.. ప్రచారానికి అనుకున్న సమయం సరిపోకపోవడం లాంటి సమస్యలతో ఓడిపోవడం.. దీంతో లక్షలాది ఓటర్లుఉన్న కారణంగా త్వరగా ప్రజల్లోకి వెళ్లలేకపోయారు. పోల్ మేనేజ్‌మెంట్‌లో కాంగ్రెస్ వెనుకబడిందనే వాదన వినిపిస్తోంది. హస్తం పార్టీ కొన్ని నియోజకవర్గాల్లో కనీసం పోటీ కూడా ఇవ్వలేకపోయింది. ఆయా నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు భారీ విజయాన్ని నమోదు చేయడం గమనార్హం.

**గ్రేటర్‌లో ఒక్క సీటు కూడా గెలవని కాంగ్రెస్ ఎమ్మెల్సీ ఇచ్చి చేర్చుకుంటారా..?**

హైదరాబాద్, డిసెంబరు 4 ప్రభాతవార్త : అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తాకింది.రాష్ట్రమంతా ఆపార్టీ ఘన విజయాన్ని సొంతం చేసుకొన్నా నగరంలో చతికిలపడింది. గ్రేటర్ పరిధిలోని 24 నియోజకవర్గాల్లో ఏ నియోజకవర్గంలోనూ ఆపార్టీ ప్రభావం చూపలేకపోయింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుస్తారనుకున్న ముషీరాబాద్, అంబర్‌పేట, జూబ్లీహిల్స్, ఖైరతాబాద్,శేరిలింగంపల్లి నియోజకవర్గాల్లో కూడా ఘోరంగా ఓటమిపాలయ్యింది. రాష్ట్ర వ్యాప్తంగా ఊపుమీద ఉన్న కాంగ్రెస్‌కు నగరంలో ఆదరణ లభించలేదు. గ్రేటర్ వ్యాప్తంగా 24 నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ 16 సీట్లు సాధించగా 7 స్థానాల్లో ఎంఐఎం, ఒక్క స్థానంలో బిజెపి గెలుపొందింది. ఈసారి ఎంఐఎం సిట్టింగ్ స్థానాల్లో గెలుపొందేందుకు ముప్పు తిప్పలు పడాల్సి వచ్చింది. నాంపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి ఫిరోజ్ ఖాన్ గెలుపు దిశగా వెళ్లి చివరకు ఓటమి పాలయ్యారు. ఖైరతాబాద్‌లో పి.విజయారెడ్డి, ముషీరాబాద్‌లో ఎం.అంజన్‌కుమార్‌యాదవ్, శేరిలింగంపల్లిలో జగదీశ్వర్‌గౌడ్, జూబ్లీహిల్స్‌లో అజారుద్దీన్, అంబర్‌పేటలో డాక్టర్ సి.రోహిన్‌రెడ్డిలు గెలుపు దాదాపు ఖాయమని అంతా అనుకున్నారు. కానీ అనూహ్యంగా ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను బిజెపి చీల్చడంతో వారు ఓటమిపాలయ్యారు. ఉన్న గెలుపు అంచనాలు తలకిందులయ్యాయి. నగరంలోని సెటిలర్స్ సమా పలువురు పెట్టుబడిదారులు బిఆర్ఎస్ వైపు మొగ్గుచూపడం ఆపార్టీకి కలిసివచ్చింది. ఇతర రాష్ట్రవాసుల సంక్షేమానికి పలు భవనాలు నిర్మించడం వారందరికీ అండగా ఉంటామంటూ హామీ ఇవ్వడం గులాబీ పార్టీకి కలిసి వచ్చింది.పదేళ్లలో గ్రేటర్ వ్యాప్తంగా ఎస్ఆర్‌డిపి ఆధ్వర్యంలో కొత్త పైవంతెనలు, అండర్‌పాస్‌లు నిర్మించారు. నగర నలుమూలల అభివృద్ధి విస్తరణ జరగడంతో ఏపీ నుంచి వచ్చిన పెట్టుబడిదారులు బిఆర్ఎస్ వైపు మొగ్గుచూపినట్లు తెలుస్తోంది. నగరంలో మెట్రో రైల్ ప్రాజెక్టు విస్తరణ, నగరంలో లక్ష డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మిస్తామని హామి ఇచ్చి నుమారు 60వేలకు పైగా ఇళ్లను పేదలకు అందించారు. మరోసారి అధికారంలోకి వస్తే మరో లక్ష డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కట్టిస్తామని ఇచ్చిన హామీ జంటనగరాల పరిధిలో గులాబీ పార్టీ ఎక్కువగా సీట్లు దక్కించుకునేందుకు సహకరించింది. పెట్టుబడిదారులు, రియల్ ఎస్టేట్ రంగం పుంజుకోవడంతో వేరే ప్రభుత్వం వస్తే ఇబ్బంది తప్పదనే అంచనాలతో నగరంలో బిఆర్ఎస్‌కు పట్టం కట్టేందుకు సహకరించినట్లు పలువురు భావిస్తున్నారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల అభివృద్ధి, సుస్థిరమైన ప్రభుత్వం లేకపోతే నష్టపోతామని పలువురు వ్యాపారుల, వివిధ రంగాల వృత్తి నిపుణులు భావించారు. దీని వల్లే కాంగ్రెస్ దూకుడు కొనసాగలేదు. శాంతిభద్రత పరిరక్షణ సహా మెరుగైన సేవలు అందించడంతో అధికార బిఆర్ఎస్‌కి ఓటర్లు అండగా నిలిచారు. గత ఎన్నికల్లో గెలిచిన స్థానాలను బిఆర్ఎస్ దాదాపుగా నిలబెట్టుకుంది. మొత్తం మీద రాష్ట్ర మంతా కాంగ్రెస్ గాలి బలంగా వీచినప్పటికీ గ్రేటర్‌లో పార్టీ అభ్యర్థులు ప్రభావం చూపలేకపోవడం అంతటా చర్చనీయాంశమైంది.

**కొత్త ప్రభుత్వంలో నగరానికి చోటు లేనట్లేనా..?..** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నుంచి ఒక్క అభ్యర్థులు కూడా గెలుపుతీరాలకు చేరకపోవడంతో త్వరలో ఏర్పడే కొత్త ప్రభుత్వంలో చోటు లేనట్లేనా అనేది సర్వత్రా చర్చనీయాంశమైంది. ఇప్పటి వరకు బిఆర్ఎస్ ప్రభుత్వంలో నగర మంత్రులుగా తలసాని శ్రీనివాస్‌యాదవ్, మహమూద్ అలీ, సబితా ఇంద్రారెడ్డిలు ఉన్న విషయం తెలిసిందే. అయితే మహమూద్ అలీ ఎమ్మెల్సీగా ఉండి పదవిని దక్కించుకున్నారు. నూతనంగా ఏర్పడే కాంగ్రెస్ ప్రభుత్వంలో నగరానికి ఎలా ప్రాతినిధ్యం కల్పిస్తారోనేది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

# డెంగీ క్యూ..!

**ఆస్పత్రులు వార్‌ఫుల్**

**నగరాన్ని వణికిస్తున్న విష జ్వరాలు**

**ఒకరు చేరాలంటే మరొకరిని డిశ్చార్జ్ చేయాల్సిందే**

**బాధితుల్లో 50 శాతం మంది 14 ఏళ్లలోపు పిల్లలే**

హైదరాబాద్, డిసెంబరు 4 ప్రభాతవార్త: డెంగీ ప్రమాద ఘంటికలు మోగిస్తోంది.నగరంలో కొంత కాలంగా డెంగీ పాజిటివ్ కేసుల సంఖ్య అధికమవుతోంది. దోమల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నాం.ప్రతి ఆది వారం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నామని అధికారులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితులు ఆందోళన కరంగా మారుతున్నాయి. అడుగడుగునా చెత్తకుప్పలు, డ్రైనేజీ మురుగుతో రోడ్లు కంపు కొట్టడానికి తోడు ఎడతెరిపిలేని వర్షాలతో దోమలు, ఈగలు స్వైరవిహారం చేస్తున్నాయి. దీంతో జనానికి కంటిమీద కునుకు కరువవుతోంది. జ్వరం రాగానే డెంగీ, మలేరియా, టైఫాయిడ్ పరీక్షలన్నీ చేయించుకుంటున్నారు. అయితే మూడేళ్ళ తర్వాత ఈసారి డెంగీ కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయని వైద్య వర్గాలు వెల్లడించాయి. డెంగీ దోమలు పసిపిల్లలపై పంజా విసురుతున్నాయి. తీవ్రమైన జ్వరం, జలుబుతో బాధపడుతూ ఆస్పత్రులకు చేరుతున్న చిన్నారుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. నిలోఫర్ ప్రభుత్వ నవజాత శిశువుల ఆరోగ్య కేంద్రం సహా నగరం లోని పలు ప్రైవేటు చిన్నపిల్లల ఆస్పత్రులు సైతం జ్వర బాధితులతో కిక్కిరిసిపోతున్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లోని పీడియాట్రిక్ విభాగాలన్నీ వార్‌ఫుల్ కావడంతో పడకల కోసం పడిగాపులు కాయాల్సి వస్తోంది. వైద్యం అటుంచి..కనీసం పడుకునేందుకు బెడ్ దొరికితే చాలు అన్నట్లుగా ఉంది. గ్రేటర్‌లో బాధితుల్లో 50 శాతం మంది 14 ఏళ్లలోపు పిల్లలే కావడం గమనార్హం. జ్వరపీడితుల్లో నిలోఫర్, గాంధీ పీడియాట్రిక్ వార్డులు పూర్తిగా నిండిపోయాయి. ఇక నిలోఫర్ ఆస్పత్రిలో ఒకే బెడ్‌పై ఇద్దరు పిల్లలను ఉంచి చికిత్స అందిస్తున్నారు. దీంతో చిన్నారుల తల్లిదండ్రులు విధిలేని పరిస ్థుతుల్లో ప్రైవేటు ఆస్పత్రులు, క్లినిక్స్‌లను ఆశ్రయిస్తున్నారు. తీరా అక్కడ కూడా చేదు అనుభవమే ఎదురవుతోంది. రోజురోజుకు పెరుగుతున్న రోగుల రద్దీ దృష్ట్యా జ్వరం పూర్తిగా తగ్గకుండానే బాధితులను ఆస్పత్రి నుంచి డిశ్చార్జీ చేసి కొత్తవారిని అడ్మిట్ చేసుకోవాల్సి వస్తుందని ప్రైవేటు వైద్యులు పేర్కొంటున్నారు. ఇక ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో నమోదవుతున్న డెంగీ కేసులు వివరాలు గోప్యంగా ఉంచుతుండడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**బాధితుల్లో చిన్నపిల్లలే ఎక్కువ..** పెద్దలతో పోలిస్తే చిన్నపిల్లల్లో రోగ నిరోధకశక్తి తక్కువగా ఉంటుంది. సీజన్ మారినప్పు డు పలువురు చిన్నారులు జ్వరం, దగ్గు, జలుబు, నిమోనియాతో బాధపడుతుంటారు. డెంగీ దోమలు ఎక్కువ గా పగటిపూట కుడుతుంటాయి. మూడేళ్లలోపు చిన్న పిల్లలు ఎక్కువగా పగటిపూట నిద్రపోతుంటారు. కాళ్లు, చేతులు పూర్తిగా కవర్‌చేసే దుస్తులకు బదులు ఆఫ్‌షర్ట్స్, షార్ట్స్ ధరిస్తుంటారు. వీరిని దోమలు కుట్టడంతో త్వరగా డెంగీ బారిన పడుతుంటారు. ఇక స్కూలు పరిసరాల్లో పారిశుధ్య లోపంతో విద్యార్థులకు జ్వరాలు వస్తున్నాయి. డెంగ్యూ జ్వరం 'ఏడిస్ ఈజిప్ట్' అనే ఆడ దోమ పగటి పూట నొప్పిరాకుండా కుట్టడం వల్ల వస్తుందని, నియో బిబిసి చిల్డ్రన్ ఆస్పత్రి ఎండి, ప్రముఖ పిల్లల వైద్యనిపుణులు డాక్టర్ మంజుకొండ రంగయ్య పేర్కొన్నారు. డెంగ్యూ బారిన పడకుండా పిల్లలకు పూర్తి రక్షణ కల్పించాలని ప్రతి ఇంటిలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. డెంగ్యూ వ్యాధికి కారణం, వ్యాధి రాకుండా తీసుకునే జాగ్రత్తలను ఆయన వివరించారు. డెంగ్యూ జ్వరం రావడానికి దోమ కాటు నుంచి ఐదు నుంచి ఎనిమిది రోజుల సమయం పట్టవచ్చని తెలిపారు.

**టెస్టుల పేరుతో ఫీజుల దోపిడి..** జనాల్లో డెంగీ భయం పెరగడంతో ఇదే అదనుగా ప్రైవేటు ఆస్పత్రుల్లో దోపిడికి తెగబడ్డాయి.మూడు రోజులకు మించి ఫీవర్ తగ్గకపోతే వెంటనే ఆస్పత్రులకు పరుగులు తీస్తున్నారు.దీంతో ఇదే అదునుగా ప్రైవేటు హాస్పిటల్స్ దోపిడీకి తెరలేపుతున్నాయి. నార్మల్ ఫీవర్‌తో వెళ్లినా లేనిపోని టెస్టులు చేసి ప్లేట్‌లెట్స్ తగ్గాయని, ఆలస్యం చేస్తే పరిస్థితి సీరియస్ అవుతుందని భయపెడుతున్నారు. కొన్ని ఆస్పత్రుల్లో ప్లేట్‌లెట్స్ కౌంట్ లక్ష కంటే ఏమాత్రం తగ్గినా ప్లేట్‌లెట్ రెడీ చేసుకోవాలని సూచిస్తుండడంతో రోగుల బంధువుల్లో టెన్షన్ మొదలవుతోంది. ఈ వ్యాధులకు ప్రమాదన కారణం దోమలు అని తెలిసి వాటిని పూర్తిగా నివారించి ప్రజలకు రక్షణ కల్పించాల్సిన అధికారులు నామమాత్రపు చర్యలు చేపడుతూ చేతులు దులుపుకుంటున్నారు. విషజ్వరాలు డెంగ్యూ బారినపడుతున్నది ఎక్కువగా మురికివాడలకు చెందిన పిల్లలే కావడంతో వారిలో పేద వారు ప్రభుత్వ ఆసుపత్రులకు ఆశ్రయిస్తుండగా, కొద్దిగా స్తోమత ఉన్నవారు ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు. విష జ్వరాలో అంత పెద్ద ప్రమాదం లేప్పటికీ డెంగ్యూతో పెద్ద ప్రమాదం ఉందని వైద్యులు చెబుతున్నారు. ఎక్కువ మంది డెంగీ షాక్ సిండ్రోమ్‌తో చేరుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు. శరీరంలో ప్లేట్‌లెట్లు తగ్గిపోయి..రక్తస్రావం అవుతున్న క్రమంలో ఆసుపత్రికి వస్తున్నారు. కొందరిలో పరిస్థితి విషమంగా మారుతోందని అంటున్నారు. ముందే మేలుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

**రోగులకు అవసరం**

**లేకున్న ప్లేట్‌లెట్లు ఎక్కిస్తున్న వైనం..**

గతంలో కరోనా బాధితులను పీల్చి పిప్పి చేసిన అనేక ప్రైవేటు ఆసుపత్రులు...ఇప్పుడు డెంగీ రోగుల జేబులు గుల్ల చేస్తున్నాయి. తప్పుడు రిపోర్టుల్లో ప్లేట్‌లెట్ల సంఖ్యను తక్కువగా చూపిస్తున్నాయి. ప్లేట్‌లెట్లు అవసరం లేకపోయినా ఎక్కిస్తూ డబ్బులు గుంజుతున్నాయి. ప్రైవేటు ఆసుపత్రుల్లో అనవసరంగా ఫీజులు వసూలు చేయొద్దని వైద్య ఆరోగ్య శాఖ పదేపదే చెబుతున్నా కొన్ని ఆసుపత్రులు ఏమాత్రం పట్టించుకోవడంలేదు. రూ.50 వేల నుంచి రూ.2లక్షల వరకు వసూలు చేస్తూ రోగుల్ని ఇబ్బందుల పాలు చేస్తున్నాయి.రోగికి 50 వేలకు పైగా ప్లేట్‌లెట్లు ఉన్నా ఐసీయూలో ఉంచి అదనంగా ప్లేట్‌లెట్లు ఎక్కిస్తున్నాయన్న ఆరోపణలు వస్తున్నాయి. నాలుగైదు రోజులు ఉంచుకొని భారీ ఎత్తున బిల్లులు వేసి వసూలు చేస్తున్నట్లుగా ఫిర్యాదులు అందుతున్నాయి. డెంగీ లేకపోయినా ప్లేట్‌లెట్ల కౌంట్ సరిపడా ఉన్నప్పటికీ ప్రజలకు భయభ్రాంతులకు గురి చేస్తున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

## ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ విజయంపట్ల హర్షం

కొడంగల్ డిసెంబర్ 4ప్రభాతవార్త : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం వెలువడిన ఎన్నికల ఫలితాల్లో హైద్రాబాద్‌లో 7 స్థానాల్లో ఎంఐఎం పార్టీ అభ్యర్థులు 7గురు అభ్యర్థులు విజయం సాధించడంతో పార్టీ నాయకులు,కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.ఈ మేరకు సోమవారం ఎంఐఎం పార్టీ కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షులు ఎస్వీ.గుల్షన్ అధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు,నాయకులు కొడంగల్‌లో టపాసులు పేల్చుతూ సంబరాలు జరుపుకున్నారు.అనంతరం ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటు గెలుపు పట్ల శుభాకాంక్షలు తెలుపుకున్నారు.అదే విధంగా కొడంగల్‌లో భారీ మోజార్టీతో విజయం సాధించిన టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఒయూలో ప్రజాస్వామ్య వాతావరణాన్ని నెలకొల్పాలి

**వైస్ చాన్స్‌లర్ చాంబర్‌ను ముట్టడించిన విద్యార్థినేతలు**



వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న విద్యార్థి నేతలు

తార్నాక, డిసెంబర్ 4 ప్రభాతవార్త: ఒ.యూలో ప్రజాస్వామ్య వాతావరణాన్ని నెలకోల్పాలని ఓ.యూ విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో గేట్లను రాత్రి 11 గంటలకు మూసివేయాలని, బారి గేట్లు, కంచెలను తొలగించాలనే డిమాండ్లతో విద్యార్థి నేతలు, కాంగ్రెస్ పార్టీ నేతలు,ఏఐఎస్ఎఫ్ విద్యా ర్థులు సోమవారం వైస్ చాన్స్‌లర్ చాంబర్‌ను ముట్టడించారు. తమ డిమాండ్లను పరిష్కరించాలని వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్‌తో వాగ్వాదా నికి దిగారు. ఒ..యూలో కనీస సౌకర్యాలను మెరుగుపరుచని వైస్ చాన్స్‌లర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. పెంచిన ఫీజులను వెంటనే తగ్గించాలని పేద విద్యార్థులకు విద్యభారం కాకుండా చూడాల్సిన భాధ్యత ఓ.యూ అధికారులపై ఉందన్నారు. పరిపాలన భవనంలో భారికేడ్లు, కంచెలను తొలగించాలని వారు డిమాండ్ చేశారు. వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్ మాట్లాడుతూ ఏలాంటి సమస్యలున్నా తమకు లిఖితపూర్వకంగా ఇవ్వాలని ఇలా దౌర్జన్యం చేయవద్దని వారితో పేర్కొన్నప్పటికి ఎవరు ఆయన మాటలను పట్టించుకోలేదు. ఈ సందర్భంగా విద్యార్థినేతలు మాట్లాడుతూ వైస్ చాన్స్‌లర్ నియంతృత్వ పాలన వీడాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో ఓ.యూలో నిర్భందాలు ఎక్కువగా ఉండేవని చెప్పారు. వాటన్నింటిని తొలగించి విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో పరిశోదక విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ విద్యార్థి నాయకులతో పాటు కోట శ్రీనివాస్, బాల లక్ష్మి, గ్యార నరేష్, నెల్లి సత్య, ఇరిగే లెనిన్, పెంచాల సతీష్, వలిగొండ నరసింహ్మ, సమీర్, ప్రసాద్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## పిల్లలకు నచ్చిన రంగంలోనే ప్రోత్సహించాలి

**సైంటిస్ట్ డాక్టర్ నేహా హెబాల్కర్**

ఉత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

హైదరాబాద్,డిసెంబరు 4,ప్రభాతవార్త: పిల్లలకు సమాజంపై అవగాహన కల్పిస్తూ వారికి నచ్చిన రంగంలోనే ముందుకు తీసుకెళ్ళాలని ప్రముఖ సైంటిస్ట్ నేహా హెబాల్కర్ అన్నారు. ఈమేరకు సోమవారం క్రిక్‌పాస్లనెట్ స్కూల్ నెప్ట్యూన్ క్యాంపస్ వార్షికోత్స వ వేడుకలను కైతలాపూర్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి నెహా హెబాల్కర్ తోపాటు వైస్ చైర్మన్ పాండురంగా చారిలు ముఖ్యఅతిథులుగా హాజర య్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను నచ్చినరంగ

## శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి అభినందనల వెల్లువ

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 4, ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యేగా అరికెపూడి గాంధీ మూడవసారి ఘన విజయం సాధించడం పట్ల నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజలు సంక్షేమ సంఘాల సభ్యులు, కుల సంఘాలు వివేకానందనగర్ కాలనీలోని ఆయన నివాసానికి తరలివచ్చి అభినందనలు తెలియజేశారు. జగద్గిరిగుట్ట సగర సంఘం ఆధ్వర్యంలో పలువురు సగర సంఘం నేతలు ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి శాలువా కప్పి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సగర సంఘం అధ్యక్షులు అర్కె దయాసాగర్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అన్ని రంగాలలో అభివృద్ధి పరిచిన ఘనత అరికెపూడి గాంధీకి దక్కుతుందని ప్రజలు అతనిపై ఉంచిన విశ్వాసంతోనే మూడవసారి విజయం సాధించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం ప్రధాన కార్యదర్శి ఆస్కాని శ్రీనివాస్ సాగర్, చంద్రమోహన్ సాగర్, గౌని శీను సాగర్, కెపి శివసాగర్, వెంకటరమణ సాగర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్‌రెడ్డి ఎమ్మెల్యేని కలిసి శాలువాతో సన్మానం చేసి స్వీట్లు తినిపించి మూడవసారి గెలిచిన సందర్భంగా ఎమ్మెల్యే గాంధీకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చంగల్‌రెడ్డి నాగేందర్‌రెడ్డి, సూర్యనారాయణ, జి.ప్రసాద్ తదితరులు అభినందనలు తెలిపారు. ముచ్చటగా మూడవసారి భారీ మెజార్టీతో అరికెపూడి గాంధీ గెలుపొందిన సందర్భంగా పాపిరెడ్డినగర్ నుండి పాపిరెడ్డి నగర్ కాంటెస్టెడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో గాంధీ నివాసానికి బయలుదేరి వెళ్ళారు. శాలువాతో చిట్టిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఇతర నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా చిట్టిరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ గాంధీ చేసిన అభివృద్ధి పనులే గెలిపించాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి భూపాల్‌రెడ్డి, మాయ రాజయ్య, ఈరెడ్డి దేవేందర్‌రెడ్డి, చిట్టిరెడ్డి గోపాల్‌రెడ్డి, బాలనర్శయ్య, ఎడ్ల సంపత్‌రెడ్డి, రాజనర్సింహా రెడ్డి, సునీల్, దాకూరి అక్కిరెడ్డి, స్వామి, మహేందర్‌రెడ్డి, సాయిబాబా, రామకృష్ణారెడ్డి, నాగరాజు, బాలశౌరి, లక్ష్మణ్ మేస్త్రీ, మల్లేశ్, రాజిరెడ్డి పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

### మాజీ మంత్రి తలసాని

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు అభినందనలు తెలుపుతున్న ఆలయ చైర్మన్ సంతోష్ యాదవ్ తదితరులు

అడ్డగుట్ట, డిసెంబర్ 4 ప్రభాతవార్త: సనత్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా 3వ సారి బారీ మెజార్టీతో ఘన విజయం సాధించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు అభినందనలు వెల్లువెత్తాయి. సోమవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసంలో సనత్ నగర్ నియోజకవర్గానికి చెందిన కార్పోరేటర్లు లక్ష్మిబాల్ రెడ్డి,హేమలత, సుబ్రమణ్య స్వామి దేవాలయం చైర్మన్ సి.సంతోష్ యాదవ్, మాజీ కార్పోరేటర్ శేషుకుమారీలతో పాటు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి తలసాని అభిమానులు, బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, పలు బస్తీలు,కాలనీలకు చెందిన ప్రతినిధులు పెద్ద ఎత్తున తలసాని నివాసానికి తరలివచ్చి ఆయనకు శాలువాలు, పూల మాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. 2014 తరువాతనే సనత్ నగర్ నియోజకవర్గంలోని ప్రాంతాలు,కాలనీలు, కనీ, వినీ ఎరుగని రీతిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో పద్మారావు నగర్ ఇన్‌ఛార్జి గు ర్రం పవన్ కుమార్ గౌడ్, బిఆర్ఎస్ నేతలు అత్తెల్లి శ్రీనివాస్ గౌడ్, వెంకటేషన్ రాజు, సంతోష్, లలితా చౌహాన్, లక్ష్మిపతి, ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ అభివృద్ధికి నిరంతరం కృషి : ఎమ్మెల్యే లాస్య

కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందితకు అభినందనలు తెలియజేస్తున్న బిఆర్ఎస్ నేతలు

కంటోన్మెంట్, డిసెంబర్4 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధేతన ధ్యేయమని, ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే లాస్య నందిత తెలిపారు. ఎమ్మెల్యేగా బారీ మెజార్టీతో విజయం సాధించినందుకు సోమవారం కంటోన్మెంట్ నియోజకవర్గం లోని వివిధ ప్రాంతాల నుంచి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి లాస్య నందితకు శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లాస్య మాట్లాడుతూ తన తండ్రి దివంగత ఎమ్మెల్యే సాయన్నలాగే తాను కూడా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైల్ నిలయం అంబేద్కర్ నగర్ బిఆర్ఎస్ నాయకులు నివేదిత, బాబయ్య యాదవ్, భాస్కర్ ముదిరాజ్, దాసరి కర్ణకుమార్, దాస్, కొండయ్య, శంకర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన కావూరి వెంకటేష్

మెహిదీపట్నం, డిసెంబర్ 4, ప్రభాతవార్త : కార్వాన్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కావూరి వెంకటేష్ సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హనుమంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కావూరి వెంకటేష్‌కు మైనంపల్లి పార్టీ కండువాను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కావూరి వెంకటేష్ మాట్లాడుతూ..తాను టిఆర్ఎస్ పార్టీని స్థాపించిన నాటినుంచి కార్వాన్ నియోజకవర్గంలో క్రియాశీలకంగా పనిచేశానని, ఉద్యమనాయకుడిగా తనకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. తెలంగాణ ఉద్యమసమయంలో ఎన్నో పోరాటాలు చేశానని తెలిపారు. గత 22 సంవత్సరాలుగా పార్టీ కోసం పనిచేస్తే తెలంగాణ ఏర్పడిన తరువాత కూడా తనకు అవకాశాలు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన నాయకులకు గ్రేటర్ ఎన్నికల్లో అవకాశాలు కల్పించినా ఉద్యమనాయకులతో కలిసి జియాగూడ, గుడిమల్కాపూర్ డివిజన్ కార్పొరేటర్లను గెలిపించుకోవడం జరిగిందని గుర్తు చేశారు. కార్వాన్‌లో ఉద్యమ సమయం నుంచి పనిచేసిన ఏకార్యకర్తకు డబుల్ బెడ్‌రూం, దళిత బంధు రాలేదన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా, ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం 250 గజాల ఇంటి స్థలాన్ని ప్రకటించడంతో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నాని తెలిపారు. త్వరలోనే కార్వాన్‌లోని ఉద్యమకారులంతా కాంగ్రెస్ పార్టీలో చేరుతారన్నారు.

## ముషీరాబాద్ బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుని రాజీనామా

ముషీరాబాద్, డిసెంబర్ 4, ప్రభాతవార్త: బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ముషీరాబాద్ డివిజన్ అధ్యక్షులు కే.నర్సింగ్ ప్రసాద్ తన అధ్యక్ష పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈమేరకు సోమవారం ముషీరాబాద్‌లో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 33 సంవత్సరాలుగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు తాను వెన్నంటే ఉండి ఆయన విజయాలకు శాయశక్తుల కృషి చేస్తూ వస్తున్నానని గుర్తు చేశారు. ఇటీవల ముషీరాబాద్ రాజకీయాలు తనను తీవ్ర మనోవేదనకు గురిచేస్తున్నాయని, అయినప్పటికీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇంతకాలం గోపాల్ విజయం కోసం తమ కార్యకర్తలు, నాయకులను కలుపుకుని పనిచేసి, ఆయనకు విజయం సాధించిపెట్టామని తెలిపారు. తమ కష్టం ఫలించిందని, ఎమ్మెల్యేగా ముఠా గోపాల్‌ను గెలిపించుకోగలిగినందుకు గర్వపడుతున్నామని పేర్కొన్నారు. గోపాల్ విజయం కోసం మాత్రమే ఇంతకాలం పదవిలో కొనసాగానని, ఇక ఎన్నికలు ముగిశాయి కాబట్టి తాను నిర్ణయించుకున్న ప్రకారం రాజకీయాల నుండి తప్పుకుంటున్నానని తెలిపారు. తనకు ఎన్ని అవకాశాలు వచ్చినా, కేవలం బీఆర్ఎస్ పార్టీ కోసం, గోపాల్ విజయం కోసం పనిచేశానని, అయినప్పటికీ తనలాంటి సీనియర్ నాయకులకు పార్టీలో తగిన విలువ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే నేటి రాజకీయాలలో తాను ఇమడలేక పార్టీ సభ్యత్వానికి, తన అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నానని వివరించారు. తన మీద అభిమానంతో, తనతో ఇన్నాళ్లూ కలసి పనిచేసిన తన తోటి కార్యకర్తలకు, నాయకులకు ధన్యవాదములు తెలియచేశారు.

## సంబరాలు చేసుకున్న బిఆర్ఎస్ అభిమానులు

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ విజయం పట్ల సంబరాలు చేసుకుంటున్న హైదర్షాకోట్ బిఆర్ఎస్ నాయకులు

నార్సింగి, డిసెంబర్ 4 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ ఎమ్మెల్యేగా నాలుగోసారి ప్రకాశ్‌గౌడ్ విజయం దుందుభిని మ్రోగించడంతో హైదర్షాకోట్ బిఆర్ఎస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. సోమవారం ఉదయం బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి కార్యాలయంలో బిఆర్ఎస్ కార్పోరేటర్లు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. మిఠాయిలు పంచుకొని, ఒకరికొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రకాశన్న నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద పెట్టున నినదించారు. ఈ సందర్భంగా రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ అన్నా అని పిలిస్తే నేనున్నా అంటూ వాలిపోయే నాయకుడు మన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ అని పేర్కొన్నారు. ఏ సమస్యను తన దృష్టికి తీసుకెళ్ళినా దగ్గరుండి పరిష్కరిస్తుండడం వల్లనే ప్రజలంతా మూకుమ్మడిగా నాలుగోసారి ఆయనకే పట్టం కట్టారన్నారు. కుగ్రామాలున్న రాజేంద్రనగర్ నియోజకవర్గంను హైటెక్‌సిటీకి ధీటుగా అభివృద్ధి చేసిన ఘనత ప్రకాశ్‌గౌడ్‌కే దక్కుతుందన్నారు. వేల కోట్ల రూపాయల నిదులు తీసుకువచ్చి ప్రణాళికబద్దంగా ఖర్చు చేయడం వల్లనే నేడు అన్ని గ్రామాలలో మౌళిక వసతులు మెరుగయ్యాయన్నారు. మంచి నేతను మరోమారు అసెంబ్లీకి పంపించిన ప్రజలందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. ఈ సంబరాలలో కార్పోరేటర్ సంతోషి రాజిరెడ్డి దంపతులు, సీనియర్ నాయకులు మద్దెల ప్రేమ్‌గౌడ్, దశరత్, యాదిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, చంద్రప్రకాశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ ఫెస్ట్ 9 ప్రారంభోత్సవం

స్పోర్ట్స్ ఫెస్ట్ 9 ప్రారంభిస్తున్న ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌ఢ వెంకట్‌రెడ్డి

పేట్‌బషీరాబాద్, డిసెంబర్ 4, ప్రభాతవార్త : సూరారం కాలనీ కృషి హై స్కూల్ స్పోర్ట్స్ ఫెస్ట్ 9 ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం రామ్ లీలా మైదానంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీడిమెట్ల ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఇ. వెంకట్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు చదువుతో పాటు ఆటల పోటీలలో కూడా రాణించాలని, పోటీలలో గెలుపు ఓటములు సహజమని అన్నారు. ఓడిపోయినా వాళ్ళు ఏమాత్రం బాధపడకుండా మరింత పట్టుదలతో ముందుకు వెళ్ళాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ పోరంకి శ్యామ్ ప్రసాద్, ఉపాధ్యాయు బృందం స్కూల్ పిల్లలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అభినందనల వెల్లువ

ఎమ్మెల్యే వివేకానందకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న పార్టీ శ్రేణులు

నిజాంపేట్, డిసెంబర్ 4, ప్రభాతవార్త : చరిత్రను తిరగరాస్తూ 85576 ఓట్ల మెజార్టీతో నూతన రికార్డులను సృష్టించి రాజకీయ చదరంగంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు సాధించుకున్న కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రధాత, హ్యాట్రిక్ వీరుడు ఎమ్మెల్యే కెపి వివేకానందకు సోమవారం శుభాకాంక్షలు తెలిపేందుకు ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాసానికి భారీ సంఖ్యలో చేరుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పోరేషన్ మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి, కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్నా శ్రీశైలంయాదవ్, మాజీ ఎంపీపీలు చినంగి వెంకటేశం ముదిరాజ్, సన్న కవితా శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మూర్గుబావి హనుమంతరావు, కుత్బుల్లాపూర్ నియోజవర్గానికి చెందిన కార్పోరేటర్లు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని గజమాలలు, శాలవాలతో వివేకానందను ఘనంగా సత్కరించారు.

**ఎమ్మెల్యే వివేకానందను సన్మానించిన ఉద్యమకారుడు గుమ్మడి మధుసూదనరాజు**

**పేట్‌బషీరాబాద్..** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా మూడవసారి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా సోమవారం సుచిత్రకు చెందిన ఉద్యమకారుడు గుమ్మడి మధుసూదనరాజు ఎమ్మెల్యే కెపి వివేకానందను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మాధవరం కృష్ణారావుకు అభినందనలు

కూకట్‌పల్లి, డిసెంబర్ 4, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం నుండి భారీ మెజార్టీతో మూడవసారి విజయం సాధించిన మాధవరం కృష్ణారావును సోమవారం ఆయన నివాసం వద్ద కూకట్‌పల్లికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కలిశారు. కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన కార్పోరేటర్లతో పాటు డివిజన్‌లో అధ్యక్ష కార్యదర్శులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు తదితరులు శాలువాతో సత్కరించి పూలబొకె అందజేసి కృష్ణారావుకు అభినందనలు తెలిపారు. కూకట్‌పల్లికి చెందిన యువ నాయకుడు కురుమయ్యగారి కమలాకర్‌రావు ఆధ్వర్యంలో కూకట్‌పల్లికి చెందిన పలువురు నాయకులు సుధాకర్‌రావు, ఎర్రవల్లి వాసు దేవరావు, ప్రభాకర్‌రావు తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు.

## కెసిఆర్ అహంభావంతో 39 స్థానాలకే పరిమతం

సైఫాబాద్, డిసెంబరు 4 ప్రభాతవార్త:బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ అహంభావం, మితిమరిన పోగరుతో పార్టీ నాయకులు, కార్యకర్తలను విస్మరించడం వల్లనే 39 స్థానాలకే పరిమితం అయ్యిందని లోక్‌దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు ఆరోపించారు. రాష్ట్ర శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ, టి-పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి అభినందనలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను అమలు చేయాలని, ప్రజలకు న్యాయం చేసి సుపరిపాలన అందించాలని డిమాండ్ చేశారు. ప్రధాని నరేంద్రమోదీ, హోం శాఖ మంత్రి అమిత్‌షా రాష్ట్రంలో విస్తృతంగా పర్యటించినప్పటికి బిజెపి 8 స్థానాల్లో గెలిచి 68 స్థానాల్లో డిపాజిట్ కోల్పోవడం జనసేన పార్టీతో పొత్తు నష్టదాయకమైందని ఆయన ఎద్దేవ చేశారు.

## అంబేద్కర్ కళాశాలలో ఎన్‌సిసి డే సెలబ్రేషన్స్

చిక్కడపల్లి, డిసెంబరు 4 ప్రభాతవార్త: బాగ్‌లింగంపల్లి అంబేద్కర్ కళాశాలలో ఎన్‌సీసీ డే సెలబ్రేషన్స్‌ను సోమవారం నిర్వహించారు. జాతీయ స్థాయిలో నవంబరు నెలలో చివరి ఆదివారం ఎన్‌సిసి డే సందర్భంగా కళాశాలలో ఎన్‌సిసి డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జేసిఓ సుబేదార్ సుభాస్, పిఐ స్టాఫ్ ప్రకాశింగ్, అంబేద్కర్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ రత్నకుమారి, ఎన్‌సిసి అధికారి లెఫ్టినెంట్ కిరణ్‌కుమార్, సిటిఓ ఆఫీసర్ వెంకటేశ్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులు నిర్వహించిన ఆటపాట, కళారూపాలు అందరిని అలరించాయి.

## ఓటమి నేర్పిన పాఠాలతో రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తా

### కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి ఇంచార్జీ బండి రమేష్

సమావేశంలో మాట్లాడుతున్న బండి రమేష్

వివేకానందనగర్ కాలనీ, డిసెంబర్ 4, ప్రభాతవార్త : రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు కూకట్‌పల్లి నియోజకవర్గం ప్రజలు 65వేలకు పైగా ఓట్లు వేసి తనకు మద్దతు తెలిపిన ప్రతీ ఒక్కరికీ రుణపడి ఉంటానని కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. బాలానగర్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన పార్టీ ముఖ్య నాయకులు డివిజన్ అధ్యక్షులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని తాను ఓటమిపాలైనప్పటికీ రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు. కూకట్‌పల్లిలో పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ అర్హులైన వారికి పథకాలు అందేలా ప్రతి కార్యకర్త ప్రజలకి గుర్తు చేయాలని కోరారు. పోలింగ్ బూత్‌లు, బస్తీలు వారీగా ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆగడాలు, దౌర్జన్యాలతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు బెదిరించటం వేధింపులకు గురి చేసినప్పటికీ భయపడకుండా ఎంతో ఉత్సాహంతో ధైర్యంతో పనిచేసిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఓటమికి అధైర్యపడకుండా రాబోయే పార్లమెంట్ గ్రేటర్ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా ఏమిటో చూపించేలా పనిచేయాలని కోరారు. అనంతరం ఎన్నికల్లో ఓటమిగల కారణాలపై పార్టీ నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిప్రాయాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాలి బాలాజీ, సత్యంశ్రీరంగం, పుష్పారెడ్డి, నాగి రెడ్డి, తూము వేణు, యాదగిరి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, బసీర్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కెటిఆర్‌ను కలిసిన బిఆర్ఎస్ నేత ఎడ్ల సుధాకర్‌రెడ్డి

తెలంగాణ భవన్‌లో కెటిఆర్‌ను కలిసిన అంబర్‌పేట బిఆర్ఎస్ ఇన్‌చార్జీ ఎడ్ల సుధాకర్‌రెడ్డి

హైదరాబాద్, డిసెంబరు 4 ప్రభాతవార్త : బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ను అంబర్‌పేట నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జీ ఎడ్ల సుధాకర్‌రెడ్డి కెటిఆర్‌ను కలిశారు. తెలంగాణ భవన్‌లో సోమవారం కెటిఆర్‌ను కలుసుకొని రాజకీయ పరిణామాలపై మాట్లాడారు. పార్టీలో చురుకైన పాత్ర పోషించాలని, అందుకు గౌరవ ప్రధమైన బాధ్యతలు అప్పగిస్తామని ఈ సందర్భంగా కెటిఆర్ పేర్కొన్నట్లు ఎడ్ల సుధాకర్‌రెడ్డి తెలిపారు.

## 7నుంచి 'గుజరాతీ ఏక్తా మహోత్సవం'

### నగరంలో నాలుగు నెలలపాటు నిర్వాహణ

వివరాలు వెల్లడిస్తున్న తెలంగాణ గుజరాతీ సమాజ్ ప్రతినిధులు

హైదరాబాద్, డిసెంబరు 4,ప్రభాతవార్త: నగరంలోని తెలంగాణ గుజరాతీల కోసం గుజరాతీ ఏక్తా మహోత్సవం (జిఈఎం-24 )పేరుతో నాలుగు నెలలపాటు వేడుకలను నిర్వహించనున్నట్లు తెలంగాణ గుజరాతీ సమాజ్ తెలిపింది. ఈమేరకు సోమవారం సోమాజిగూడలో ఏర్పాటు చేసిన ఓకార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఈనెల 7నుంచి ఏప్రిల్ 21వరకు నగరంలోని గుజరాతీలకోసం వివిధ రకాల ఈవెంట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నాలుగు నెలలపాటు జరిగే ఈకార్యక్రమాల్లో క్రికెట్, బాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, కిడ్స్ ఫ్యాషన్ షో, మిష్ అండ్‌మిసెస్ తెలంగాణ గుజరాతీ, డ్యాన్స్ గుజరాతీ, దారియా, కడాకియా, వాయిస్ ఆఫ్ గుజరాతీ, నాచ్ బలియో ఇలా గుజరాతీ సాంప్రదాయాలన్నీ ప్రదర్శించబడతాయన్నారు. ఈఈవెంట్‌లకు ప్రతినిధులుగా తెలంగాణ గుజరాతీ సమాజ్ ప్రెసిడెంట్ ప్రేమల్ పరేఖ్, వైస్ ప్రెసిడెంట్ చందూలాల్ పటేల్, మన్సుఖ్ పటేల్, సెక్రటరీ మినల్ వఖారియా, కోశాధికారి -కృష్ణకాంత్ పారిఖ్, ట్రస్టీ చేతన్ భోగాని, చైర్మన్ జస్మత్ పటేల్ తదితరులు ఉన్నారని పేర్కొన్నారు.

### బిజెపి ఎమ్మెల్యేలుగా గెలిచిన వారికి అభినందనలు

చిక్కడపల్లి, డిసెంబరు 4 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల్లో ప్రజల మద్దతు బిజెపి ఎమ్మెల్యేలుగా గెలుపొందిన వారికి గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్, బిజెపైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం గాంధీనగర్‌లో విలేకరులతో మాట్లాడారు. రాజాసింగ్(గోషామహల్); కాటిపల్లి వెంకటరమణారెడ్డి(కామారెడ్డి), పాయల్ శంకర్(అదిలాబాద్), డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు(సిర్పూర్), రామ్‌రావ్‌పవార్(ముథోల్), ఏలేటి మహేశ్వర్‌రెడ్డి(నిర్మల్), ధన్‌పాల్ సూర్యనారాయణ(నిజామాబాద్ అర్బన్), పైడి రాకేశ్‌రెడ్డి(ఆర్మూర్)లకు ధన్యవాదాలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో రాబోయే ఎన్నికల్లో బిజెపి గణనీయమైన సంఖ్యతో రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని, త్వరలోనే జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తమ సత్తా చాటుతామని అన్నారు.

## దొరల పాలన అంతమవటం శుభపరిణామం

### టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా

సమావేశంలో ప్రసంగిస్తున్న సాయిబాబా

ముషీరాబాద్, డిసెంబర్ 4, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో దొరల పాలన పోయి, బడుగుల పాలన రావటం శుభపరిణామమని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా అన్నారు. సోమవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని టీడీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయం ముందుగా ఊహించిందేనని, ఈ విజయం తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా ఆయన అభివర్ణించారు. తెలుగుదేశం పార్టీ తెలంగాణలో పోటీ చేయకుండా విరమించుకున్న నాడే కాంగ్రెస్‌కు మద్దతు తెలిపి, కాంగ్రెస్ విజయానికి కృషి చేశామని గుర్తుచేశారు. తెలంగాణలో అధికారం చేపడుతున్న కాంగ్రెస్ పార్టీకి అభినందనలు తెలియచేస్తున్నామని, అదేవిధంగా మానిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల అమలుకు కృషి చేయాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టు, వివిధ పథకాల అమలులో జరిగిన అవకతవకలను సరిదిద్దాలని, ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని కోరారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, బాలరాజ్‌గౌడ్, కప్ప కృష్ణగౌడ్, యువత శ్యాం, జి.యాదగిరిరావు, ఎస్.ప్రకాష్, యాదగిరి పాల్గొన్నారు.

## బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల మద్దతుతోనే

## ముఠాగోపాల్ గెలుపు సాధ్యమైంది

### బిఆర్ఎస్ సీనియర్ నేత సంగిశెట్టి జగదీశ్వర్

ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న సీనియర్ నేత నాగేష్ యాదవ్, నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ రేఖ యాదగిరి, వెంకటేష్ తదితరులు

చిక్కడపల్లి, డిసెంబరు 4 ప్రభాతవార్త: ముషీరాబాద్‌లో పద్మశాలి సామాజికవర్గంతో పాటు బీసీ, ఎస్సీ,

## కాంగ్రెస్ నాయకుల సంబురాలు

సంబురాల్లో పాల్గొన్న తెలంగాణ ఐఎన్‌టీయూసి ప్రధాన కార్యదర్శి అదిల్‌షరీఫ్

బేగంబజార్,డిసెంబర్ 4ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు సంబురాలు చేసుకున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ఆఖండ విజయం ప్రజలు విజయమని తెలంగాణ రాష్ట్ర ఐఎన్‌టీయూసి ప్రధాన కార్యదర్శి అదిల్ షరీఫ్ పేర్కొన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ విజయం సాధించినందు టపాసులు కాల్చి, మిఠాయిలను పంచిపెట్టి సంబురాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో తొమ్మిదిన్నర సంవత్సరాలుగా నియంత పాలన సాగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుతో నియంత పాలనకు చరమగీతం పాడారన్నారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి ఆర్.డి.చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు ఎం.బి.విజయ్‌కుమార్‌యాదవ్,ఎల్‌డిపాల్, మల్లేష్‌గౌడ్,సయ్యద్ ఇస్లాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## గోషామహల్ బిజెపి సంబురాలు

టపాసులు కాల్చాతున్న సంబురాలు చేసుకుంటున్న భజరంగ్‌సేనా ప్రతినిధులు

అఫ్జల్‌గంజ్, డిసెంబర్ 4ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా గోషామహల్ నియోజక వర్గం బిజెపి అభ్యర్థిగా టి.రాజాసింగ్ విజయం సాధించ డంతో గోషామహల్ నియోజకవర్గంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు సంబురాలు చేసుకున్నారు. తెలంగాణ భజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్. లక్ష్మన్‌రావుగుప్త ఆధ్వర్యంలో గౌలిగూడ చౌరస్తా వద్ద టపాసులు కాల్చి,మిఠాయిలను పంచి సంబురాలను చేసుకు న్నారు. ఈ కార్యక్రమంలో భజరంగ్‌సేనా ప్రధాన కార్యదర్శి సూర్యశుక్లా, సునీల్ అగర్వాల్, మధుచౌదరి,అరుణ్‌సింగ్, శివా,సతీష్,పవన్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా: మిత్ర కృష్ణ



సమావేశంలో మాట్లాడుతున్న మిత్ర కృష్ణ

మెహిదీపట్నం, డిసెంబర్ 4, ప్రభాతవార్త : ఎన్నికల్లో గెలుపు, ఓటములు సహజమని బిఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మిత్ర కృష్ణ అన్నారు. గెలిచినా, ఓడినా నిత్యం ప్రజా క్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యల కోసం కృషి చేస్తానని తెలిపారు. సోమవారం గుడిమల్కాపూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథ కాలను ప్రవేశ పెట్టిందని గుర్తు చేశారు. సంక్షేమ పథకాలతో లబ్ధిపొందిన ప్రతి ఒక్కరు బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయడంతోనే గతంలో కంటే అత్యధికంగా కార్వాన్‌లో ఓట్లు రావడం జరిగిందన్నారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదన్నారు. కార్వాన్ నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు అధైరపడవద్దని, ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని తెలిపారు. పార్టీలో ఉంటూ పార్టీ అభ్యర్థి ఓటమికి ఇతర పార్టీలతో కుమ్మక్కైన కొందరి వ్యక్తుల విషయాన్ని పార్టీ అధిష్టానం చూసుకుంటుందన్నారు. ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి, తన గెలుపుకోసం నిరంతరం కృషి చేసిన పార్టీ సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తూముకుంట అరుణ్‌కుమార్‌లు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు

కార్వాన్‌లో సంబరాల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

మెహిదీపట్నం, డిసెంబర్ 4, ప్రభాతవార్త : ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకొని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుండడంతో సోమవారం కార్వాన్ నియోజకవర్గంలో ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్వాన్‌లోని ప్రధాన రహదారిపై టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీచేశారు. అనంతరం కార్వాన్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ-బ్లాక్ అధ్యక్షులు కూరాకుల క్రిష్ణ మాట్లాడుతూ..ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు గడీల పాలనకు చరమగీతం పాడి, కాంగ్రెస్ పార్టీ సారధ్యంలో ప్రజా పాలనకు అవకాశం కల్పించారన్నారు. సంబరాల్లో ఆపార్టీ కార్వాన్ నియోజకవర్గ బి-బ్లాక్ అధ్యక్షులు చంటిబాబు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు - పాదయాత్ర

బొంరాస్‌పేట్,డిసెంబర్4,ప్రభాతవార్త ఃకొడంగల్ ఎమ్మెల్యేగా రేవంత్‌రెడ్డి గెలిచిన సందర్భంగా మహంతిపూర్,బొంరాస్‌పేట్ గ్రామాల సర్పంచ్‌లు మహేందర్ మహంతీపూర్ గ్రామం నుండి పార్టీ నాయకులతో కలిసి కొడంగల్ వెంకటేశ్వర స్వామీ దేవాలయం వరకు పాదయాత్ర చేసి మొక్కును తీర్చుకోవడం జరిగింది.బొంరాస్‌పేట్ సర్పంచ్ జయమ్మ మహిళాలతో కలిసి స్థానిక సంఘమేశ్వర స్వామీ దేవాలయంలో 100 టెంకాలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## గెలుపు ఓటములు సహజమే: శ్రీగణేష్

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నేత శ్రీగణేష్

కంటోన్మెంట్,డిసెంబర్4 ప్రభాతవార్త: ప్రజా స్వామ్య ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమేనని, ప్రజా తీర్పుకు సిరసా వహిస్తున్నామని కంటో న్మెంట్ బిజెపి అభ్యర్థి ఎన్.శ్రీగణేష్ తెలిపారు. సోమవారం పికెట్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో తన గెలుపుకు ఓట్లు వేసిన 42 వేల మంది ప్రజలకు కృతఙ్ఞతలు తెలియజేశారు. కంటోన్మెంట్ ప్రజల ఆకాంక్ష మేరకు బిజెపి పనిచేస్తుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో బిఆర్ఎస్‌కు ఓట్లు వేయకపోతే ప్రభుత్వ సంక్షేమ పథకాలను కట్ చేస్తామని ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని ఆరోపించారు. ఎన్నికల నిబంధనలను తుంగలో తొక్కి తనపై తప్పుడు ఆరోపణలు చేయడం సరైంది కాదన్నారు. వారిపై న్యాయపోరాటం చేస్తామన్నారు. కంటోన్మెంట్ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు విజయానంద్, సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నియంతపాలనకు ప్రజలు బుద్ధి చెప్పారు: బొట్టు ప్రభాకర్

కంటోన్మెంట్, డిసెంబర్4 ప్రభాతవార్త: తెలంగాణలో తొమ్మిదిన్నర సంవత్సరాల పాటు నియంత పాలనకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావాలని ప్రజలు తీర్పు ఇచ్చినందుకు సోమవారం సికింద్రాబాద్ జూబ్లీ బస్టేషన్‌లో ఆర్టీసి ఉద్యోగులు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు నాగేశ్ పటేల్, తెలంగాణ ఉద్యమ నేతలు బొట్టుప్రభాకర్, రామగిరి ప్రకాశ్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన నాయకులందరికి కృతజ్ఞతలు

### అధైర్యపడొద్దు : కస్తూరి నరేందర్ ముదిరాజ్

పుప్పాలగూడలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న కాంటెస్టెడ్ ఎమ్మెల్యే నరేందర్ ముదిరాజ్

నార్సింగి, డిసెంబర్ 4 ప్రభాతవార్త : రాజేంద్ర నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గెలిపిం చేందుకు రేయింబవళ్లు కష్టపడ్డ నాయకులు, కార్యకర్తలు, అభిమాను లందరికి కృతఙ్ఞతలు తెలుపుతున్నానని కాంటె స్టెడ్ అభ్యర్థి కస్తూరి నరేం దర్ ముదిరాజ్ పేర్కొ న్నారు. సోమ వారం పుప్పాల గూడలో నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ ఎన్నికలలో గెలుపు,ఓటములు సహజమని, ఎవరూ బాధ పడవద్దని, అధైర్యపడవద్దని పేర్కొన్నారు. ప్రజల తీర్పును అందరం గౌరవించాలని, ఎక్కడ వెనుకబడ్డామో సమీక్షలు జరుపుకొని ముందడుగు వేద్దామన్నారు. ఇక్కడ ఓడినా రాష్ట్రంలో మనమే అధికారంలోకి వచ్చామని, ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటీలను అర్హులందరికి అందించి తీరుతామన్నారు. ఇక నుంచి జరుగబోయే అన్ని స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసే ప్రతీ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం శక్తివంచన లేకుండా కష్టపడుతానని తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలు అర్ధరాత్రి పిలిచినా నేను లేచి వెళ్తానన్నారు. ప్రతీ మండలంలో ఇంటర్‌నేషనల్ స్కూల్ భవనాలు కట్టించి తీరుతామన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అశోక్ యాదవ్, పి.కృష్ణారెడ్డి, గండయ్య ముదిరాజ్, ఆంజనే యులు, పద్మారావ్, హరికృష్ణ, వినోద్, వేణు, రాము, కిరణ్, దొబ్బ లక్ష్మణ్, ప్రదీప్, నర్సింగ్‌రావ్ పాల్గొన్నారు.

## భవిష్యత్తు బిజెపిదే : ఎమ్మెల్యే రాజా సింగ్

భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయాన్ని సాధించిన ఎమ్మెల్యే రాజాసింగ్‌ను సత్కరించిన జూబ్లీహిల్స్ బిజెపి నాయకురాలు జూటూరు కీర్తిరెడ్డి

ఫిల్మ్‌నగర్, డిసెంబర్ 4, ప్రభాతవార్త : ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ ఎనిమిది సీట్లను సాధించి సత్తా చాటిం దని, చాలా నియోజక వర్గాల్లో రెండవ స్థానం తో పరిపెట్టు కుందని గోషామహల్ ఎమ్మెల్యే గా హాట్రిక్ సాధించిన రాజాసింగ్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజక వర్గం బిజెపి నాయకురాలు, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షురాలు జూటూరు కీర్తిరెడ్డి తనను మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా రాజాసింగ్ ఈ వ్యాఖ్యాలు చేశారు. జూబ్లీహిల్స్ పార్టీ పటిష్టత కోసం కృషి చేసిన జూటూరు కీర్తిరెడ్డి జూబ్లీహిల్స్ బిజెపి అభ్యర్థిత్వం లభించకపోయినా బిజెపి అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి విజయం కోసం శాయశక్తులా కృషి చేశారని జూటూరు కీర్తిరెడ్డిని ఈ సందర్భంగా రాజాసింగ్ అభినందించారు. తెలంగాణ ఆవిర్భావం తరువాత రెండుసార్లు బిఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇచ్చారని, ఈసారి కాంగ్రెస్‌కు ప్రజలు పట్టం కట్టారని, భవిష్యత్తు భాజపాదేనని రాజాసింగ్ జోష్యం చెప్పారు. గతంలో బిజెపి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ వైఫల్యాలపై రాజీలేని పోరాటం చేశామని, రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే తోవలో నడుస్తే తప్పక నిలదీస్తామని రాజాసింగ్ స్పష్టం చేశారు. అనంతరం రాజాసింగ్ దంపతులను కీర్తిరెడ్డి శాలువాతో సత్కరించగా, తన నివాసానికి వచ్చి తనను అభినందించిన కీర్తిరెడ్డిని రాజాసింగ్ దంపతులు ఘనంగా సత్కరించి ఆశీర్వదించారు.

## కాంగ్రెస్ ఘన విజయంలో కీలకం

కొడంగల్, డిసెంబర్ 4 ప్రభాతవార్త : కొడంగల్‌లో కాంగ్రేస్ పార్టీ గెలుపు బాధ్యతను అప్పగించడంతో పార్టీ అదిష్టానం ఆదేశానుసారం ఎన్నికల్లో అభ్యర్థి పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఘనవిజయం సాధించడంలో కీలకపాత్ర పోషించిన మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డికి పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అభయం తప్పక లభిస్తుందని,త్వరలోనే ఎమ్మెల్సీ గా ఎంపిక చేయడం ఖాయమనే చర్చలు నియోజకవర్గంలో జోరందుకున్నాయి.గతంలో జరిగిన అసెంబ్లీలో బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డికి మద్దతుగా నిలిచి ఆయన విజయంలో ప్రముఖ పాత్ర పోషించిన గురునాథ్‌రెడ్డికి అప్పట్లో ఆ పార్టీ అదిష్టానం రాష్ట్రస్థాయిలో పదవి కట్టబెడుతామని ఇచ్చిన హామీని విస్మరించడంతో నాటి నుంచి అసంతృప్తిలో ఉన్న మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డిని పీసీసీ అధ్యక్షులు చర్చలు జరిపి గత సంవత్సరం కాంగ్రేస్ పార్టీలో చేర్చుకున్నారు.అదే సమయంలో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎమ్మెల్సీ లేదా రాష్ట్రస్థాయి కార్పోరేషన్ పదవిని ఇచ్చేందుకు ఇరువురి మధ్య ఒప్పందం కుదిరిందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. అదే సమయంలో తాను పీసీసీ హోదాలో రాష్ట్రస్థాయిలో పర్యటించడంతో కొడంగల్‌లో కాంగ్రేస్ పార్టీని గెలిపించే బాధ్యతను గురునాథ్‌రెడ్డికి అప్పగించారు.అదే సమయంలో కొడంగల్‌లో కాంగ్రేస్ గెలిస్తే సముచిత స్థానం కల్పిస్తామని ఏఐసీసీ దూతలు,పీసీసీ అధ్యక్షులు గురునాథ్‌రెడ్డికి అభయమిచ్చారు.అంతేగాక ఎన్నికల ప్రచారంలో భాగంగా రేవంత్‌రెడ్డిని గెలిపించే బాధ్యతను తన భుజాలపై వేసుకొని శక్తివంచన లేకుండా కృషి చేశారు.దీంతో కొడంగల్‌లో కాంగ్రేస్ పార్టీ ఘన విజయం సాధించడంతో త్వరలోనే ఎమ్మెల్సీ పదవి గురునాథ్‌రెడ్డికి ఖాయమనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.ఈ క్రమంలో రాష్ట్రంలో త్వరలోనే 4 ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అవుతున్న క్రమంలో మొదటి జాబితాలోనే ఎమ్మెల్సీగా మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డికి ప్రాధాన్యత దక్కనుందనే ఊహగానాలు వినిపిస్తున్నాయి.5 సార్లు ఎమ్మెల్యేగా సుధీర్ఘ రాజకీయ అనుభవం కలిగి ఉన్న గురునాథ్‌రెడ్డి సేవలను గుర్తించి ఎమ్మెల్సీ పదవికి ఎంపిక చేయాలని నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన పార్టీ నాయకులు,కార్ యకర్తలు ముక్తకంఠంతో కోరుతున్నారు.కొడంగల్‌లో పట్నం నరేందర్‌రెడ్డిని ఓడించి పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి గెలుపు కోసం కృషిచేసి కొడంగల్ విజయాన్ని కాంగ్రేస్ పార్టీకి బహుమానంగా అందించిన గురునాథ్‌రెడ్డికి కాంగ్రేస్ పార్టీ అదిష్టానం ఎమ్మెల్సీ పదవికి తప్పక ఎంపిక చేస్తారనే ప్రచారం జోరుగా కొనసాగుతుంది.ఇదిలావుండగా వయస్సు రీత్యా గురునాథ్‌రెడ్డి కాదన్న పక్షంలో ఆయన సూచనల మేరకు తనయుడు కొడంగల్ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ పేరు ప్రచారంలో ఉంది.మూడు పర్యాయాలు ఎంపీపీగా సేవలు అందిస్తున్న ముద్దప్పపై అధిష్టానం సైతం అనుకూలంగా ఉన్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.ఏదిఏమైనా కొడంగల్‌లో కాంగ్రేస్ పార్టీ విజయంతో పాటు ఎమ్మెల్సీ పదవి రావడంతో అభివృద్ధిలో నియోజకవర్గం అగ్రస్థానంలో నిలిచే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రకాశ్‌గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, కార్యకర్తలు

నాలుగోసారి గెలిచిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న గండిపేట మండట బిఆర్ఎస్ నాయకులు

నార్సింగి, డిసెంబర్ 4 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి వరుసగా నాలుగోసారి విజయం సాధించిన తొలుకంటి ప్రకాశ్‌గౌడ్‌కు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిదులు, కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షల వెల్లువ కొనసాగుతుంది. సోమవారం గండిపేట, రాజేంద్రనగర్ సర్కిల్, శంషాబాద్ మండలానికి చెందిన సీనియర్ బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున ప్రకాశ్‌గౌడ్ ఇంటికి వచ్చి పుష్పగుచ్చాలిచ్చి, షాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గండిపేట మండల సీనియర్ నేతలు తలారి మల్లేష్ ముదిరాజ్, పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, కొండకల్ల రామకృష్ణారెడ్డి, మణికొండ అధ్యక్షులు బుద్దోలు శ్రీరాములు, నీలేష్‌దూబే, ఏర్పుల కుమార్ తదితరులు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజల అండ,ఆశీర్వాదాలతోనే నాలుగోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించానని తెలిపారు. ఏ ప్రజలు నాకు అధికారంను ఇచ్చారో ఆ ప్రజల సమస్యల పరిష్కారం కోసం రేయింబవళ్లూ పని చేస్తానని తెలిపారు. ప్రజలు నాపై ఉంచుకున్న విశ్వాసాన్ని వమ్ము చేయకుండా మరింత సమయం ప్రజల మధ్యనే ఉండేందుకు, వారి ఇబ్బందులు దూరం చేసేందుకు కేటాయిస్తానని స్పష్టం చేశారు. ఎవరెన్ని విధాలుగా నాపై అసత్య ఆరోపణలు చేసినా, అబాండాలు వేసినా ప్రజలు నమ్మి కుండా నాకే ఓట్లు వేసి భారీ మోజారిటీని కట్టబెట్టినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. నా గెలుపులో భాగస్వా ములైన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిదులు, కార్యకర్తలందరికి ధన్యావాదాలు తెలుపుతున్నానని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ అన్నారు.

## డా. కందిమళ్ళ సాంబశివరావుకు చాట్లశ్రీరాములు ప్రతిభా పురస్కారం

చాట్ల శ్రీరాములు 92వ జయంతి వేడుకల ఆహ్వానపత్రికను ఆవిష్కరిస్తున్న కె.వి.రమణాచారి

నాంపల్లి, డిసెంబరు 4 ప్రభాతవార్త : ఆధునిక నాటక సరికొత్త దిశానిర్దేశిగా, నాటకానికి ప్రయోగపు రంగులు అద్ది, రూప పరిణామానికి సరికొత్త శ్రీకారం చుట్టి రంగస్థల సినీనటుడుగా, దర్శకునిగా, రచయితగా, ప్రయోక్తగా రంగస్థలంపై వివిధ భూమికలు పోషించిన డా. చాట్ల శ్రీరాములు 92వ జయంతిని ప్రముఖ సాంస్కృతిక రంగస్థల సంస్థ రసరంజని, చాట్ల శ్రీరాములు థియేటర్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 5న ఘనంగా నిర్వహిస్తున్నట్లు విశ్రాంత ఐఎఎస్ అధికారి, రసరంజని అధ్యక్షుడు డా. కె.వి.రమణాచారి సోమవారం ఉదయం రెడ్‌హిల్స్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రసరంజని కార్యదర్శి ముట్నూరి కామేశ్వరరావు, దుగ్గిరాల సోమేశ్వరరావు, మోహన సేనాపతి, నటరాజ్, అరుణ్‌కుమార్ తదితరులతో కలిసి ఆహ్వానపత్రికను ఆవిష్కరించి మాట్లాడుతూ తెలిపారు. చాట్ల శ్రీరాములు ట్రస్ట్ 1999 నుండి క్రమం తప్పకుండా ప్రతీయేటా డిసెంబరు 5న ఒక నాటకరంగ విశిష్టునకు ప్రతిభా పురస్కారంతోపాటు 15వేల రూపాయల నగదు బహుమతిని నెలకొల్పి ఎందరికో మార్గదర్శకుడ య్యారని, ఈ సంవత్సరం ప్రముఖ నాటకరంగ పరిశోధకుడు, నటుడు, ప్రయోక్త డా. కందిమళ్ళ సాంబశివరావుకు ఈ అవార్డును 5న నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో రాత్రి 6.30గంటల నుండి జరిగే చాట్ల శ్రీరాములు 92వ జయంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా విచ్చేయనున్న విశ్వవిద్యాల య ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు చేతులమీదుగా అంద జేస్తారని, ఈ సందర్భంగా యువభేరి థియేటర్ ఆర్గనైజేషన్ వారిచే బూడిద హాస్యనాటిక ప్రదర్శింపబడుతుందని, అధికసంఖ్యలో రంగ స్థల, నాటకప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకులు విచ్చేసి ఈ కార్యక్ర మాలను విజయవంతం చేయాలని డా. కె.వి.రమణాచారి కోరారు.

## ఇబ్బందుల్లో ఉన్న పేదలను ఆక్కున చేర్చుకోవాలి : కొంతం దీపిక

పేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న కార్పోరేటర్ కొంతం దీపిక

కంటోన్మెంట్,డిసెంబర్4 ప్రభాతవార్త: ఆర్థిక ఇబ్బందులో ్ల ఉన్న పేద ప్రజలను ఆక్కున చేర్చుకొని వారికి సహాయ సహకారాలు అందించేం దుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక తెలిపారు. వెస్ట్ మారేడ్‌పల్లి వాల్మీకి నగర్‌లో నివాసం ఉంటున్న పుల్ల వసంత ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుంది. కుమార్తె వివాహానికి డబ్బులు లేక పోవడంతో మున్నూరుకాపు మహా సభ తరుపున ఆమెకు పుస్తె, మట్టెలను కొంతం దీపిక చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్ర మంలో మున్నూరు కాపు సంఘం నేతలు మణి కొండ వెంకటేశ్వర్ రావ్,మనీక్ ప్రభు, దత్తమూర్తి, సుభాష్, రవిందర్ పాల్గొన్నారు.

## రివర్షన్ ఇంజనీర్ల ప్రమోషన్లు పునరుద్ధరించాలి

### విద్యుత్‌శాఖ రివర్షన్ ఇంజనీర్ల జేఏసీ

ట్రాన్స్‌కో,జెన్‌కో కార్యాలయంలో రివర్షన్ పొందిన ఇంజనీర్లు

హైదరాబాద్, డిసెంబరు 4,ప్రభాతవార్త: టిఎన్‌ట్రాన్స్‌కో,జెన్‌కోలో వెనక్కి తీసుకున్న ఇంజనీర్ల ప్రమోషన్లను పునరుద్ధరించాలని రాష్ట్ర విద్యుత్‌శాఖ రివర్షన్ ఇంజనీర్ల జేఏసి డిమాండ్ చేసింది. ఈమేరకు సోమవారం టిఎస్‌ట్రాన్స్‌కో,జెన్‌కో కార్యాలయంలో రివర్షన్ పొందిన ఇంజనీర్లు సమావేశమయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడ్డాక కొన్నాళ్లకు సంస్థలోని 166మంది ఇంజనీర్లకు సిఈ,ఎస్ఈ,డిఈ, ఏడిఈలుగా పదోన్నతులు కల్పించారని ..ఆరునెలల నుంచి 8నెలలపాటు ఆపదవుల్లో పనిచేశాక ఇచ్చిన పదో న్నతులను వెనక్కితీసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనేపథ్యంలో తమ ఆందోళనను గుర్తించిన సిఎండీ ప్రభాకర్‌రావు గత సెప్టెంబర్ 30న తిరిగి ప్రమోషన్ ఇస్తామని టిఎస్ ట్రాన్స్‌కో,జెన్‌కో లోని 2 అసోసియేషన్‌లు (టిఈఈఏ, టిఎస్‌పిఈఏ) సమక్షంలో అక్టోబర్ 6న తారీఖు వరకు అమలు చేస్తామని ఒప్పుకోవడం జరిగిందన్నారు. అయితే ఇదే సమయంలో ఎలక్షన్‌కోడ్ రావడంతో కోడ్ ముగిశాక ప్రమోషన్లు ఇస్తామని చెప్పారన్నారు. ఈనేపథ్యంలో సోమవారం కోడ్ ముగిసిన నేపథ్యంలో సిఎండీని కలవడానికి వెళ్లగా ఆయన రాజినామా చేసినట్లు తెలిసిందని ఈనేపథ్యంలో ఇంచార్జ్ సిఎండీకి రివర్షన్ ఇంజీనర్లకు త్వరగా న్యాయం చేయాలని కోరినట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో రివర్షన్ ఇంజనీర్లు శ్రీనివాస్, రాజానాయక్, డి.బాలాజీ రాథోడ్, ఎం.భూజ్యా, ఎస్.అంజయ్య, జి.చంద్రశేఖర్, జి.శ్రీనివాసులు, సి.మల్లికార్జున, పి.ఆరోగ్యరాజు, ఎం.ప్రవీణ్‌కుమార్, ఎన్.నరోత్తమ్ పాల్గొన్నారు.

## నేడు పికెట్‌లో కాళ బైరవ జయంతి వేడుకలు

కంటోన్మెంట్, డిసెంబర్ 4 ప్రభాతవార్త:సికింద్రాబాద్ జూబ్లీ బస్టేషన్ సమీపంలోని పంచభూత భూమేశ్వర శివ పంచాయతన శివాలయంలో మంగళవారం కాళ బైరవ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఆలయ నిర్వాహకులు జె.టీ ఉమా మహేశ్వర్ రావ్ తెలిపారు. ఈ వేడుకలకు సికింద్రాబాద్ కోర్టు 10వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ వేడుకల్లో ముఖ్య అతిధిగా హాజరై పూజల్లో పాల్గొంటారన్నారు.

## కెటిఆర్‌కు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే లాస్య నందిత

కంటోన్మెంట్,డిసెంబర్ 4 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థిగా దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతురు లాస్య నందితకు టికెట్ కెటాయిం చినందుకు అందరి ఆశీస్సులతో బారి మెజార్టీతో విజయం సాధించినందుకు సోమవారం ఎమ్మెల్యే లాస్య నందిత బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్)కు గుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. లాస్యతో పాటు ఆమె సోదరి నివేదితలు కలిసి అభినందనలు తెలియజేశారు.

## మల్లారెడ్డికి అభినందనలు తెలిపిన పోచారం మున్సిపల్ నాయకులు

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 4, ప్రభాత వార్త: మేడ్చల్ అసెంబ్లీ స్థానానికి రెండో దఫా ఎన్నికైన చామకూర మల్లారెడ్డిని సోమవారం పోచారం మున్సిపల్ పార్టీ నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు పెద్ద తరలివెళ్లి ఎమ్మెల్యేను అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసి అభినందనలు తెలిపిన వారిలో మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, బీఆర్ఎస్ మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంటు బాలేశ్ కురుమ, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, నాయకులు బి. జగన్‌మోహన్ రెడ్డి, అబ్బవతి నర్సింహా, బోయపల్లి సత్తిరెడ్డి, రాజేశ

## ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ నేతల శుభాకాంక్షలు

మల్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న పారిజాత నర్సింహారెడ్డి తదితరులు

**సరూర్‌నగర్, డిసెంబర్ 4 ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా అఖండ విజయం సాధించిన మల్‌రెడ్డి రంగారెడ్డికి మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘ కాలం తర్వాత మల్‌రెడ్డి రంగారెడ్డి ఈ ఎన్నికల్లో గెలవడం పట్ల హర్షం వ్యక్తం చేసిన బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత, మాజీ వైస్ ఛైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి, బాలాపూర్ బండ్లగూడ సొసైటీ వైస్ ఛైర్మన్ కొలన్ తిరుపతిరెడ్డి, నాదర్‌గుల్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పెత్తుల్ల ఆనంద్‌రెడ్డి, జిల్లెలగూడ నాయకుడు కొత్త జనార్థన్‌రెడ్డిలతో పాటు పలువురు మల్‌రెడ్డిని కలిసి శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛాలనిచ్చి అభినందనలు తెలిపారు.

## అసత్య ప్రచారాలు నమ్మవద్దు : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

### బిఆర్ఎస్ కుటుంబంలో నేను ఒకరిని

ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డికి పుష్పగుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ చింతల విజయశాంతి, చింతల శ్రీనివాస్

**నేరెడ్‌మెట్, డిసెంబర్ 4 ప్రభాతవార్త:** మల్కాజిగిరి నియోజకవర్గంలో ప్రజలకు సేవ చేసేందుకు నేను ఎల్లప్పుడు ముందుంటానని, బి.ఆర్.ఎస్ పార్టీలో నేను ఒక కుటుంబ సభ్యుడినని మల్కాజిగిరి బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మల్కాజిగిరి నియోజకవర్గానికి చెందిన పలు కార్పొరేటర్లు ఆయనను మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. వార్తల్లో వచ్చిన కథనాలను ప్రజలు నమ్మవద్దన్నారు. ప్రజలకోసమే తాను పనిచేస్తున్నానని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీని వీడేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమానికి కృషి : షేక్ అక్బర్

సమావేశంలో ప్రసంగిస్తున్న షేక్ అక్బర్, చిత్రంలో విజయసింహారెడ్డి తదితరులు

**మలక్‌పేట, డిసెంబర్ 4 ప్రభాతవార్త :** మలక్‌పేట నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తామని మలక్‌పేట నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో మలక్‌పేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో గెలుపు ఓటములు సహజమని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలు తనపై చూపించిన ఆదరణ మరువలేనిదన్నారు. ప్రభుత్వంనుండి వచ్చే ప్రతి సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందేలా కృషి చేస్తామన్నారు. అదే విధంగా నియోజకవర్గ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఎన్నికలలో ఓడినప్పటికీ సుమారు 30వేలఓట్లు సాధించి ప్రజల గుండెల్లో ఉన్నానని పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి ఓటు వేసిన నియోజకవర్గ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తనకు సహకరించిన కార్యకర్తలకు, నాయకులందరికీ ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందని ఇది మనందరి విజయమన్నారు. కార్యక్రమంలో నాయకులు మందడి విజయసింహారెడ్డి, జి.బాలకృష్ణయాదవ్, అశ్వాక్‌ఖాన్, బాబు శ్రీనివాస్, కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి, చిగురు బాలరాజ్, మదన్‌బాబు, గంట్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌బినగర్‌లో చాంతాడంత లిస్టు

### 48 మంది అభ్యర్థుల్లో 4 అంకెలు దాటని వైనం

### నోటాకు 2966 ఓట్లు, 124 చెల్లని ఓట్లు

**ఎల్‌బినగర్, డిసెంబర్ 4 ప్రభాతవార్త:** ఎల్‌బినగర్ నియోజకవర్గ శాసనసభ ఎన్నికలలో పోటీ చేసేందుకు 48 మంది అభ్యర్థులు పోటీ పడడంతో చాంతాడంత లిస్ట్ తయారయింది. ఎన్నికల లెక్కింపు సందర్భంగా ఎన్నికల అధికారులు, సిబ్బందికి లిస్టు తలనొప్పిగా మారింది. నియోజకవర్గంలో ఎప్పుడూ లేనంతగా ఈ సారి ఏకంగా 48 మంది అభ్యర్థులు పోటీ పడడంతో ఓట్ల లెక్కింపు చాలా కీలకంగా మారింది. జాతీయ పార్టీలు నాలుగు కాగా చిన్నా చితక పార్టీలతోపాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా పెద్ద ఎత్తున ఎన్నికలలో పోటీపడ్డారు. అయితే ప్రధాన పార్టీలైన బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ మధ్య తీవ్ర పోటీ కొనసాగింది. మిగతా పార్టీలు బీఎస్పీ అభ్యర్థికి 1456, స్వతంత్ర అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి 1373 ఓట్లు రాగా మిగతావారు ఎవరు కూడా మూడు అంకెలను దాటలేకపోయారు. నియోజకవర్గంలో మొత్తం 5,93,762 ఓటర్లు ఉండగా 2,92,165 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అందులో బిఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి 1,11,380 ఓట్లు రాగా, బిజెపి అభ్యర్థి సామ రంగారెడ్డికి 89,075 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీగౌడ్‌కు 83,273 ఓట్లు వచ్చాయి. 2966 మంది నోటాకు వేశారు. అందులో చెల్లని ఓట్లు 124 ఉన్నాయి. బిఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి 22,305 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఉదయం 7 గంటలనుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభంకాగా అర్ధరాత్రి వరకు కొనసాగింది. 48మంది అభ్యర్థులు పోటీలో ఉండడంతో లెక్కింపు కార్యక్రమంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని ఎన్నికల అధికారులు తెలిపారు.

## కెటిఆర్‌ను కలిసిన సబితా ఇంద్రారెడ్డి

సబితారెడ్డిని అభినందిస్తున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**సరూర్‌నగర్, డిసెంబర్ 4 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ అభ్యర్థిగా ఘన విజయం సాధించిన పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి సోమవారం పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్‌ను కలిసారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన బిఆర్ఎస్ పక్ష ఎమ్మెల్యేల సమావేశానికి ముందు ఆమె మర్యాదపూర్వకంగా కెటిఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా తన పని తీరుతో మహేశ్వరం నియోజకవర్గ ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించి ఘన విజయంసాధించిన సబితారెడ్డిని అభినందించారు. అదేవిధంగా యువ నాయకుడు, బిఆర్ఎస్ జాతీయ మీడియా స్పోక్స్ పర్సన్ కార్తీక్‌రెడ్డి కూడా కెటిఆర్‌ను కలిసి మహేశ్వరం నియోజకవర్గ ఎన్నికల ఫలితాలపై మాట్లాడారు.

## ఎల్‌బినగర్‌లో భిన్నమైన తీర్పు

### ప్రభుత్వంలో ఒక పార్టీ ఎమ్మెల్యే మరో పార్టీ ఎంపీ ఒక పార్టీ - కార్పొరేటర్లు మరొక పార్టీ



**ఎల్‌బినగర్, డిసెంబర్ 4 ప్రభాతవార్త:** ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజలు ప్రతి ఎన్నికలలో భిన్నమైన తీర్పు ఇస్తున్నారు. రాష్ట్రంలో, దేశంలో ప్రబుత్వం ఒకటి ఉంటే స్థానిక నియోజకవర్గంలో అభ్యర్థి గెలుపు మరో విధంగా ఉంటుంది. ఎంపీ, ఎమ్మెల్యే, కార్పొరేటర్ భిన్నమైన పార్టీల వారికి అవకాశం కల్పించిన నియోజకవర్గ ప్రజలు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం అవతరించిన అనంతరం 2014లో జరిగిన ఎన్నికలలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారాన్ని చేపట్టింది. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారాన్ని చేపట్టింది. 2014 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఆర్.కృష్ణయ్య విజయం సాధించారు. 2018లో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి విజయం సాధించారు. కాగా 2023లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టగా ఎల్బీనగర్ ప్రజలు టిఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని గెలిపించారు. ఇలా గత మూడు ఎన్నికలలో ప్రభుత్వం అధికారంలో ఒకటి ఉంటే నియోజకవర్గంలోని ఎమ్మెల్యే అభ్యర్థిని మరో పార్టీకి ప్రజలు అవకాశం కల్పిస్తున్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఒక పార్టీ ఉంటే జిహెచ్ఎంసి కార్పొరేటర్లు మరో పార్టీ నుంచి విజయం సాధిస్తుంటారు.తెలుగుదేశం ఎమ్మెల్యే ఉన్నప్పుడు బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు విజయం సాధించారు. టిఆర్ఎస్ ఎమ్మెల్యే ఉన్నప్పుడు బిజెపి పార్టీ కార్పొరేటర్లు విజయం సాధించారు. ఈ విధంగా నియోజకవర్గ ప్రజలు ప్రతిసారి భిన్నమైన తీర్పును ఇస్తున్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో, నియోజకవర్గంలో, డివిజన్లో భిన్నంగా అధికారాన్ని చేపడుతున్నారు. దీంతో అభివృద్ధి విషయంలో ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయం లోపం కూడా ఏర్పడుతుంది.

## రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం హర్షణీయం : గోపాల్‌ముదిరాజ్



మధుయాష్కీకి జ్ఞాపికను బహుకరిస్తున్న గోపాల్ ముదిరాజ్

**సైదాబాద్, డిసెంబర్ 4 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టనున్నందుకు చంపాపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్ ముదిరాజ్‌ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ క్యాంపెనింగ్ కమిటీ చైర్మన్ మధుయాష్కీ, ఎల్‌బినగర్ ప్రచార కమిటీ కో కన్వీనర్ వజీర్ ప్రకాష్‌గౌడ్‌లకు జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా గోపాల్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇక్కడ అధికారంలోకి రావడం సంతోషకరమన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో కార్తీక్ ముదిరాజ్, దీపక్ ముదిరాజ్, అర్జున్, రాహుల్, రంజిత్ గుప్తా, జంగయ్యగౌడ్, ఆల వెంకట్‌రెడ్డి, ప్రసాద్, రాముగౌడ్, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆర్‌కెపురం రానున్న ఎమ్మెల్యే సబితారెడ్డి

**ఎల్‌బినగర్, డిసెంబర్ 4 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే పి.సబితాఇంద్రారెడ్డి మంగళవారం ఆర్‌కెపురం డివిజన్‌కు రానున్నారు. గ్రీన్ హిల్స్ కాలనీలోని బిఆర్ఎస్ పార్టీ డివిజన్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు కార్యకర్తలతో సమావేశం కానున్నారు. అనంతరం 11.30 గంటలకు ఆర్‌కెపురంపార్కులో జరిగే పూజా కార్యక్రమంలో పాల్గొంటారు. మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో విజయం సాధించిన అనంతరం

ఎల్‌బినగర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా మూడవసారి విజయం సాధించిన దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని శాలువాతో సత్కరిస్తున్న మాజీ కార్పొరేటర్ సాగర్‌రెడ్డి తదితరులు. (ప్రభాతవార్త, ఎల్‌బినగర్)

## గన్‌మెన్‌లను తిరస్కరించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**ఉప్పల్, డిసెంబర్ 4 ప్రభాతవార్త :** ఉప్పల్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. పోలీస్‌శాఖ కేటాయించిన గన్‌మెన్లను ఆయన తిరస్కరించారు. తన నియోజకవర్గం కేవలం పది కిలోమీటర్ల పరిధిలోనే ఉందని, వారి అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. గత రెండు నెలల క్రితమే తనకు గన్‌మెన్‌లు ఇస్తామని చెప్పినా తాను తిరస్కరించానని, గతంలో 2+2 గన్‌మెన్‌లను పంపితే వద్దని తిప్పి పంపినట్లు ఆయన తెలిపారు. గన్‌మెన్లుంటే ప్రజలతో ఉండడం ఇబ్బందికరంగా ఉంటుందని, కార్యకర్తలు, ప్రజలే తనకు రక్షణగా ఉంటారని ఆయన తెలిపారు. తప్పుడు పనులు చేసే వారికి గన్‌మెన్‌లు అవసరమని, తనకు అవసరం లేదని ఆయన చెప్పారు.

## రామంతాపూర్‌లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నూతన భవనం ప్రారంభం

రామంతాపూర్‌లో కొత్త భవనంలోకి మారిన ఉప్పల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఇన్‌సెట్‌లో సబ్‌రిజిస్ట్రార్ సురేష్‌ను సత్కరిస్తున్న ఉద్యోగులు, ఇతర సిబ్బంది

**ఉప్పల్, డిసెంబరు 4 ప్రభాతవార్త :** ఉప్పల్‌లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని అధికారులు రామంతాపూర్ శ్రీనగర్ కాలనీకి తరలించారు. గత కొన్ని దశాబ్దాలుగా ఉప్పల్ లక్ష్మారెడ్డికాలనీలోని అద్దె భవనంలో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని అధికారుల ఆదేశాల మేరకు రామంతాపూర్‌కు తరలించారు. ఈ సందర్భంగా సోమవారం ఉప్పల్ సబ్ రిజిస్ట్రార్ సురేష్ నూతన కార్యాలయాన్ని శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సబ్ రిజిస్ట్రార్ సురేష్ మాట్లాడుతూ ఉప్పల్‌లో అద్దె భవనంలో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద స్థానిక ప్రజలకు ఇబ్బందిగా ఉందని, దీనిపై అనేక ఫిర్యాదులు అందడంతో ఉన్నతాధికారులు రామంతాపూర్‌కు మార్చినట్లు తెలిపారు. ఇక్కడ కూడా అద్దె భవనంలోనే కార్యాలయం ఉంటుందని తెలిపారు. కాగా గతంలో కొత్త సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం నిర్మించేందుకు ఉప్పల్ భగాయత్ సమీపంలో 500 గజాల స్థలం కేటాయించి, రూ.50 లక్షలు మంజూరు చేశారు. అయితే అప్పటి పాలకులు పట్టించుకోకపోవడంతో పనులు నిలిచిపోయాయి. తిరిగి రామంతాపూర్‌లో కూడా కొత్తగా నిర్మించిన అద్దె భవనంలోకి కార్యాలయం మార్చడం గమన్హార్హం.

## శివసాయిలో శివలింగానికి అన్నాభిషేకం

శివలింగానికి అన్నాభిషేకం చేస్తున్న పూజారులు

**సరూర్‌నగర్, డిసెంబర్ 4 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని శివసాయినగర్ కాలనీ శ్రీ గౌరీ నీలకంఠేశ్వర స్వామి సమేత శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో కార్తీక మాస సోమవారం సందర్భంగా శివలింగానికి అన్నాభిషేకం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు సంతోష్‌రెడ్డి, వెంకటకృష్ణా రావు, వెంకట రమణల ఆధ్వర్యంలో వేద పండితులు శ్రీకాంతశర్మ, ఆలయ ప్రధానార్చకుడు లక్ష్మీగణపతిరావులు వేద మంత్రోచ్చారణల మధ్య అన్నాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి సేవా సంఘం సభ్యులు శ్రీనివాస ప్రసాద్,హయగ్రీవశర్మ, మూర్తి, రామచంద్రరావు, గంగా రామకృష్ణ, మురళి, విశ్వనాథబాబు, శ్రీనివాస ఆంజనేయ శాస్త్రి, బాబూరావులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బిఎల్ఆర్ విజయంపై నేతల సంబరాలు

సంబరాలు చేసుకుంటున్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ తదితరులు

**ఉప్పల్, డిసెంబర్ 4 ప్రభాతవార్త :** ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించడం పట్ల పలువురు పార్టీ నేతలు సంబరాలు చేసుకున్నారు. ఉప్పల్ సర్కిల్ చిలుకానగర్‌లో స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్, డివిజన్ అధ్యక్షుడు పల్లె నర్సింగ్‌రావుల ఆధ్వర్యంలో పలువురు పార్టీ నేతలు బాణాసంచాకాల్చి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా చిలుకానగర్ చౌరస్తా, వార్డు కార్యాలయం తదితర ప్రాంతాల్లో సంబరాలు చేసుకున్నారు. అనంతరం బన్నాల గీత మాట్లాడుతూ బండారి లక్ష్మారెడ్డి విజయంతో ఉప్పల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ఎన్నికల హామీలు నెరవేర్చేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.

**రామంతాపూర్‌లో...** బండారి లక్ష్మారెడ్డి విజయం సాధించడంపట్ల హర్షం వ్యక్తం చేస్తూ రామంతాపూర్‌లో మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్ణ నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో సోమవారం రామంతాపూర్‌లో బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ బండారి లక్ష్మారెడ్డి విజయంతో పార్టీ మరింత ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

**చిలుకానగర్‌లో...** చిలుకానగర్‌లో బిఆర్ఎస్ సీనియర్ నేతలు గుడి మధుసూధన్‌రెడ్డి, కొంపల్లి రవీందర్, జెల్లి మోహన్, మెట్టె రమేష్, ఈరెల్లి రవీందర్‌రెడ్డి, గజ్జెల సత్యరాజ్‌గౌడ్ తదితరుల ఆధ్వర్యంలో చిలుకానగర్‌లో సంబరాలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బండారి లక్ష్మారెడ్డి విజయం పార్టీని మరింత బలోపేతం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపులో ఉద్యమకారుల పాత్ర గణనీయం : జేఏసీ చైర్మన్ నల్లా రాధాకృష్ణ

మాట్లాడుతున్న జేఏసీ చైర్మన్ నల్లా రాధకృష్ణ

**నాచారం, డిసెంబర్ 4 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ గెలుపులో ఉద్యమకారుల పాత్ర గణనీయమైందని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ నల్లా రాధాకృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు నల్లా రాధాకృష్ణ నాచారంలోని జేఏసీ కార్యాలయంలో మాట్లాడుతూ గెలుపొందిన కాంగ్రెస్ పార్టీకి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ జేఏసీ నాయకులను కేసీఆర్ పట్టించుకోకపోవడంతోనే ఓడిపోయారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం, గౌరవ భృతి ఇస్తామని పేర్కొనడం జరిగిందని అందుకోసం కాంగ్రెస్ గెలుపుకోసం వారు కృషి చేశారని చెప్పారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయడంతో పాటు ఉద్యమకారులకు ఇచ్చిన హామిలనన్నింటిని నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టియూజేఏసీ నాయకులు కనుకుంట్ల విజయ్‌కుమార్, వంజ మధు, పొన్నాల వినోద్, బాలాజీనాయక్, హఫీజ్, నర్సింగరావు, శాంతారామ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**ఉప్పల్, డిసెంబర్ 4 ప్రభాతవార్త :** ఉప్పల్ సబ్‌స్టేషన్ పరిధిలో మంగళవారం మరమ్మతులు చేపడుతున్న దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎఇ ఎం.నిఖిల్ తెలిపారు. చిలుకానగర్ ఆదర్శనగర్ పీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఉప్పల్ కావేరినగర్, పాత భరత్‌నగర్, న్యూభరత్‌నగర్, చాకలిబస్తీ, కుమ్మరిబస్తీ, అన్నపూర్ణకాలనీ, శ్రీనగర్ కాలనీ, ధర్మపురికాలనీ, బీరప్పగడ్డ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు గమనించాలని సూచించారు.

## శరవేగంగా నాగోల్ మాడల్ కారిడార్ నిర్మాణ పనులు..!

### వాకింగ్, సైకిల్ ట్రాక్‌ల ఏర్పాటు : అధికారుల తనిఖీలు

శిల్పారామం, నాగోల్ రహదారిలో సర్వంగా సుందరంగా ముస్తాబు అవుతున్న మాడల్ కారిడార్ దృశ్యం.

**ఉప్పల్, డిసెంబర్ 4 ప్రభాతవార్త :** హబ్సిగూడ నుంచి ఎల్‌బినగర్‌వరకు ఇన్నర్ రింగ్ రోడ్డు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. హబ్సిగూడ నుంచి ఎల్‌బినగర్ చౌరస్తాకు ఇరువైపులా మాడల్ కారిడార్ నిర్మించేందుకు అధికారులు ప్రణాళికలు రూపొంది పనులు చేపట్టారు. ఇందులో భాగంగా మాడల్ కారిడార్ నిర్మించతలపెట్టిన హబ్సిగూడనుంచి ఎల్‌బినగర్‌వరకు ఉన్న రహదారిని కొద్ది రోజుల క్రితం చీఫ్ ఇంజనీర్ జియావుద్దీన్, ఎస్ఇ అశోక్‌రెడ్డి, ఉప్పల్‌ఇంజనీర్ ఎల్.నాగేందర్, హయత్‌నగర్ ఇంజనీర్ రమేష్‌బాబు, ఎల్‌బినగర్ ఇంజనీర్ కోటేశ్వర్‌రావు పలువురు ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పనులు తనిఖీ చేశారు. కొత్తగా నిర్మిస్తున్న కారిడార్ రహదారిని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో చీఫ్‌ఇంజనీర్ జియావుద్దీన్ మాట్లాతుతూ హబ్సిగూడ జంక్షన్ నుంచి ఎల్‌బినగర్ చౌరస్తా వరకు రోడ్డుకు ఇరువైపులా మాడల్ కారిడార్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. మాడల్ కారిడార్ పనులు ప్రారంభించి వీలైనంత త్వరగా పనులు పూర్తి చేస్తామన్నారు. మాడల్ కారిడార్ అభివృద్ధిలో భాగంగా పాదచారులు నడిచేందుకు ప్రత్యేకంగా పుట్‌పాత్‌లు నిర్మిస్తామని, తద్వారా రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. అదేవిధంగా ఉదయం, సాయంత్రం నడక వ్యాయామంకోసం వాకర్స్‌కు ఉపయోగించుకునే విధంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. పచ్చదనంతోపాటు, సంతోషకరమైన వాతావరణాన్ని సృష్టించడం, ప్రయాణికులకు పచ్చదనం పెరిగి కాలుష్యం తగ్గుతుందన్నారు. ప్రత్యేక రహదారి పక్కనే సైకిల్ ట్రాక్ ఏర్పాటు చేస్తున్నామని, ఒన నిర్దిష్ట భాగంలో సైకిలిస్టులు, ఆటోమొబైల్ వాహనాలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో సైక్లింగ్‌ను ప్రోత్స హించేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని ఉప్పల్ మున్సిపల్ ఇంజనీర్ నాగేందర్ తెలిపారు. చిన్న వాహనాల రాకపోకలకు సర్వీసు రోడ్డు ఉపయోగపడుతుందని, భారీ వాహనాలకు ప్రధాన రహదారులు ఉపయోగిస్తా రని, దీని వల్ల ట్రాఫిక్ సాఫీగా సాగడంతోపాటు, ప్రమాదాలు నివారించేందుకు వీలు అవుతుందన్నారు. ప్రధాన రహదారులపై ప్రమాదాలు తగ్గించేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇ నిఖిల్‌రెడ్డి, నాగమణి, ఎఇ రాజ్‌కుమార్, వసంత, శ్వేతశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన : కొమిరెల్లి

సంబురాలు జరుపుకుంటున్న రాజశేఖర్‌రెడ్డి, బాబు శ్రీనివాస్ తదితరులు

**మలక్‌పేట, డిసెంబర్ 4 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన ప్రారంభమవుతుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో కాంగ్రెస్ నాయకులు కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి, బాబు శ్రీనివాస్‌తో పాటు తదితరులు సంబురాలు నిర్వహించి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు దుష్టపాలనను తిరస్కరించి, కుటుంబ పాలనను అంత మొందించడం జరిగిందనానరు. ఇప్పటినుండి ప్రజాపాలన మొదలవుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు విష్ణుదేవ్, రాజేంద్రయాదవ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

కెటిఆర్‌కు పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్, డిసెంబర్ 4 ప్రభాతవార్త :** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోమవారం తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో విజయధ్వంకా ముగించి పార్టీ అభివృద్ధికి తనవంతు పాటు పడతానని తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం ప్రజలకు రుణపడి ఉంటానని, ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు పరిష్కారం చేసేందుకు తన వంతు పాటు పడుతానని బండారు లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు బండారి లక్ష్మారెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువ